http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాలు నిప్పు కణిక

ఆదివారం 20 జూలై 2025

పేజీలు : 5 వెల : 5/-


Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828






# గేమ్ ఛేంజర్‌గా రింగ్ రైలు

- నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక.. రహదారులు, రైలు మార్గాల విస్తరణ, రవాణా సౌకర్యం మెరుగుకు ప్రాధాన్యం
- అనేక జాతీయ రహదారులు నిర్మించారు. ఇంకా నిర్మాణలో అనేక రహదారులు ఉన్నాయి
- ఇక రైలు మార్గాల విస్తరణ కూడా జరుగుతోంది.
- హైదరాబాద్ చుట్టూ రింగ్ రైలు మార్గాన్ని నిర్మించే ప్రాజెక్టు, దేశంలోనే మొట్టమొదటి రకం ప్రయత్నంగా గుర్తింపు
- ఇటీవల పూర్తయిన ఫైనల్ లొకేషన్ సర్వేతో, ఈ ప్రాజెక్టు దిశగా కీలక అడుగు

హైదరాబాద్

కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక, నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక.. రహదారులు, రైలు మార్గాల విస్తరణ, రవాణా సౌకర్యం మెరుగుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అనేక జాతీయ రహదారులు నిర్మించారు. ఇంకా నిర్మాణలో అనేక రహదారులు ఉన్నాయి. ఇక రైలు మార్గాల విస్తరణ కూడా జరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణలో కూడా రహదారులు, రైలు మార్గాల విస్తరణ జరుగుతోంది. తాజాగా. హైదరాబాద్ చుట్టూ రింగ్ రైలు మార్గాన్ని నిర్మించే ప్రాజెక్టు, దేశంలోనే మొట్టమొదటి రకం ప్రయత్నంగా గుర్తింపు పొందింది. ఇటీవల పూర్తయిన ఫైనల్ లొకేషన్ సర్వేతో, ఈ ప్రాజెక్టు దిశగా కీలక అడుగు పడింది. సికింద్రాబాద్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లే ఆరు రైలు మార్గాలతో అనుసంధానం కానున్న ఈ ప్రాజెక్టు, రాష్ట్ర రవాణా వ్యవస్థను విప్లవాత్మకంగా మార్చనుంది. హైదరాబాద్ చుట్టూ నిర్మించే ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు రాష్ట్ర రవాణా వ్యవస్థను మార్చివేయనున్న ఒక గేమ్?ఛేంజర్. ఈ 536– 564 కిలోమీటర్ల - మిగతా3లో



తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా

## జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- గతంలో ఆయన త్రిపుర హైకోర్టు న్యాయమూర్తిగా
- ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరు

తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో ఆయన చేత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. గతంలో ఆయన త్రిపుర హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. ఈ ప్రమాణస్వీకారం - మిగతా3లో

# ఇది ఎన్నో ఏళ్ల కల

## దాన్ని ప్రధాని మోదీ సాకారం చేశారు

- 'కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఎన్నో ఏళ్ల కళ
- ప్రధాని మోదీ ఆ కలను సాకారం చేశారు
- డిసెంబర్ వరకు సివిల్ కన్స్ట్రక్షన్ మొత్తం పూర్తి అవుతుంది
- 2026లో మాన్యుఫాక్చరింగ్ మొదలవుతుంది
- ఇంజన్లు, బోగీలు, మెట్రో ట్రైన్స్ తయారీ జరుగుతుంది



హన్మకొండ

నాలుగు దశాబ్దాల ఓరుగలు వాసుల కల సాకారమైందన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. కాజీపేట రైల్వేస్టేషన్‌కు సంబంధించి కోచ్‌ల తయారీ ఫ్యాక్టరీ, వ్యాగన్ తయారీ, ఓవర్ హాలింగ్ పనులు జరుగుతున్న క్రమంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్.. జూన్ 19 కాజీపేటలో పర్యటించారు. అక్కడ జరుగుతున్న పనులను కిషన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఎన్నో ఏళ్ల కళ. ప్రధాని మోదీ ఆ కలను సాకారం చేశారు. డిసెంబర్ వరకు సివిల్ కన్స్ట్రక్షన్ మొత్తం పూర్తి అవుతుంది. 2026లో మాన్యుఫాక్చరింగ్ మొదలవుతుంది. ఇంజన్లు, బోగీలు, మెట్రో ట్రైన్స్ తయారీ జరుగుతుంది. అతి పెద్ద మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌గా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ - మిగతా3లో



## 2027 నాటికి మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా భారత్

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- 2014లో భాజపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది



## వచ్చే వారం యూకే పర్యటనకు మోదీ..

- ఎఫ్‌టీఏపై సంతకం చేయనున్న ప్రధాని
- మూడేండ్ల చర్చల ఫలితంగా గత మే నెలలో భారత్-యూకేల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది
- దీనిద్వారా యూకేలో భారతీయ వస్తుసేవలకు మార్కెట్ పెరగనుంది

# నేను ఎవరికీ భయపడేది లేదు...

- బండి సంజయ్‌కి స్ట్రాంగ్ కౌంటర్
- హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా
- ఇక నుంచి అక్కడ స్ట్రైట్ ఫైట్ ఉంటుంది
- స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదు
- రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చా
- దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారు



హైదరాబాద్

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హుజురాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఈటల రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్ట్రైట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ - మిగతా3లో



## హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం

- 9 జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ
- రాబోయే రెండు గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాలకు మినహా అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ



## ఏకపక్ష ఆంక్షలను ఎప్పటికీ పాటించబోం

- ఈయూపై భారత్ ఆగ్రహం
- ద్వంద్వ ప్రమాణాలు పాటించడం మంచిది కాదు
- ముఖ్యంగా ఇంధన వాణిజ్య విషయంలో అలా చేయడం తగదు
- ఏకపక్షంగా విధించే ఆంక్షలను భారత్ ఎప్పటికీ పాటించదు

### వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌కు లీగల్ నోటీసులు పంపిన పైలట్ల సంఘం..

# క్షమాపణలు చెప్పాలని డిమాండ్!




జూన్ 12 అహ్మదాబాద్ విమానం ప్రమాదంపై విదేశీ మీడియా తప్పుడు వార్తలపై ఇండియన్ పైలట్ల సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌కు లీగల్ నోటీసులు పంపింది. తప్పుడు కథనాలు ప్రచారం చేసినందుకు రెండు సంస్థలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఇండియన్ పైలట్ల సంఘం అధ్యక్షుడు ఎసీ రంధవా మాట్లాడుతూ తాము చట్టపరమైన చర్యలు ప్రారంభించామన్నారు. ఆయా వార్తా కథనాలపై ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌కు నోటీసులు పంపినట్లు చెప్పారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశామన్నారు. సంస్థలకు పంపిన మెయిల్‌లో ధ్రువీకరించని సమాచారంతో ప్రమాదంపై పదే పదే తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారంటూ తమకు తెలిసిందని పెలట్ల సంఘం పేర్కొంది. ఈ ప్రమాదం ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపింది. అధికారికంగా నిర్ధారణ లేకుండా ప్రమాదానికి గల కారణాలపై ఊహాగానాలు చేస్తూ మరణించిన పైలట్లదే తప్పు అని ఏ వార్తనైనా మీడియా సంస్థలు ప్రచారం చేయకూడదని పైలట్ల సంఘం పేర్కొంది. ఊహాజనిత సమాచారంతో వార్తలు ప్రచురించడం బాధ్యతారహితమైన చర్య అని, మరణించిన పైలట్ల ప్రతిష్టకు తీవ్రమైన, కోలుకోలేని నష్టాన్ని కలిగించిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. మృతి చెందిన పైలట్లతో పాటు ప్రయాణికుల కుటుంబాలు తీవ్రంగా ఆవేదన గురువుతున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 17న ప్రచురించిన వార్తపై వెంటనే సమీక్షించి సవరించాలని రాయిటర్స్‌కు సూచించింది. 'పైలట్లదే కారణం' అన్న ఏ విషయాన్ని అయినా తొలగిస్తూ వివరణ ఇవ్వాలని పైలట్ల సంఘం రాయిటర్స్‌ను సూచించింది. ఈ విషయంలో స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని నోటీసుల్లో హెచ్చరించింది. ఎన్‌టీఎస్‌బీ బోర్డు ప్రకటనపై పైలట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంధవా హర్షం వ్యక్తం చేశారు. యూఎస్ ఫెడరల్ ఏజెన్సీ అయిన నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (%చీూదీ%) ఇటీవలి విమా ప్రమాదం మీడియా కవరేజీని తీవ్రంగా తప్పుపట్టింది. ఎయిర్ ఇండియా 171 కూలడంపై వచ్చిన వార్తలన్నీ ఊహాజనితమైనవని ఎన్‌ఎస్‌బీటీ చైర్ జెన్నిఫర్ హోమెండి పేర్కొన్నారు. భారతదేశ ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది.

## రూ.14లక్షల కోట్లతో..

# చైనా 'మెగా డ్యామ్' పనులు ప్రారంభం



ఇంటర్నెట్ డెస్క్: ప్రపంచంలోనే అత్యంత భారీ జల విద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణాన్ని చైనా ప్రారంభించింది. శనివారం మొదలైన ఈ ప్రాజెక్టు పనుల కార్యక్రమంలో చైనా ప్రధాని లీ కియాంగ్ పాల్గొన్నారు. టిబెట్‌లోని యార్లంగ్ జాంగ్బో (బ్రహ్మపుత్ర) నదిపై చేపడుతోన్న ఈ వివాదాస్పద ప్రాజెక్టు కోసం డ్రాగన్ దాదాపు 1.2 ట్రిలియన్ యువాన్‌లు (సుమారు రూ.14లక్షల కోట్లు) ఖర్చు పెట్టనున్నట్లు అంచనా. ఈ ప్రాజెక్టుపై భారత్, బంగ్లాదేశ్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ డ్రాగన్ మాత్రం మొండిగా ముందుకు పోతున్నట్లు కనిపిస్తోంది. 'చైనా యాజియాంగ్ గ్రూపు' పేరుతో కొత్తగా ఓ సంస్థను ఏర్పాటు చేసి.. ఈ ప్రాజెక్టు బాధ్యతలు దీనికి అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులో మొత్తం ఐదు డ్యామ్‌లు ఉండనున్నాయి. టిబెట్‌లోని నైంగ్చి నగరంలో.. భారీ స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా దీన్ని చేపడుతున్నారు. ఈ విద్యుత్‌ను బయటకే సరఫరా చేయనున్నప్పటికీ స్థానిక అవసరాలకు కూడా కొంతమేర వినియోగించనున్నట్లు సమాచారం.

**ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టు..**

భారీ ఖర్చుతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు.. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనదిగా నిలువనుంది. దీనిద్వారా ఏటా 300 బిలియన్ కిలోవాట్-అవర్స్ విద్యుత్తును ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం. ఇది చైనా గతంలో నిర్మించిన ప్రపంచంలో అతిపెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్‌కన్నా మూడురెట్లు భారీది. బ్రహ్మపుత్ర నది 'గ్రేట్ బెండ్'గా పిలిచే భారీ వంపు ప్రాంతంలో రెండువేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. స్వల్పదూరంలో నిటారుగా పడటంవల్ల అక్కడ జల విద్యుత్తు ఉత్పత్తికి అవకాశాలున్నాయి.

**భారత్ ఆందోళన వ్యక్తం చేసినా..**

హిమాలయాల్లో టిబెట్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్‌కు నది గమనంలో వంపు తిరిగే చోట ఈ డ్యామ్‌ను నిర్మిస్తున్నారు. భారీ డ్యామ్ నిర్మాణం వల్ల ఇక్కడి భౌగోళిక ప్రదేశానికి, పర్యావరణానికి తీరని నష్టం కలగవచ్చనే అభిప్రాయాలున్నాయి. దీనివల్ల అరుణాచల్‌తోపాటు అస్సాం రాష్ట్రాలపై ప్రతికూల ప్రభావం పడుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ రెండు దేశాల మధ్య సంఘర్షణ సంభవిస్తే చైనా ఈ డ్యామ్ నుంచి ఒక్కసారిగా భారీ పరిమాణంలో నీటిని విడుదలచేస్తే అక్కడి భూభాగాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది.

**మొండిగా ముందుకు..**

దీనిపై భారత విదేశాంగ ఇటీవల స్పందిస్తూ.. ఈ ప్రాజెక్టుపై పర్యవేక్షణ కొనసాగిస్తామని, తమ దేశ ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఎగువ ప్రాంతాల్లో నిర్మించే ప్రాజెక్టుల వల్ల దిగువన ఉన్న ప్రాంతాలకు హాని కలగకుండా చూసుకోవాలని చైనాకు సూచించింది. ఈ నేపథ్యంలో తన నిర్ణయాన్ని సమర్థించుకున్న చైనా.. ఈ ప్రాజెక్ట్ విషయంలో అనేక శాస్త్రీయ అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని, భారత్, బంగ్లాదేశ్‌లపై ఎటువంటి ప్రతికూల ప్రభావం చూపదని తెలిపింది. భారత్‌లో నదీ ప్రవాహంపై ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొంది.

## ఉక్రెయిన్‌పై మళ్లీ విరుచుకుపడ్డ రష్యా..

# 300కు పైగా డ్రోన్‌లతో దాడి



రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్నాయి. అయినా ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా రష్యా సైన్యం ఉక్రెయిన్‌పై 300కు పైగా డ్రోన్లు, 30 క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడిలో అనేక ఉక్రెయిన్‌లో అనేక నివాస భవనాలు, ఆస్పత్రులు, వాహనాలు ధ్వంసమైనట్లు తెలిసింది. భవనాల శిథిలాల కింద అనేక మంది అమాయక ప్రజలు చిక్కుకున్నారని, వారిని బయటకు తెచ్చేందుకు భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని ఉక్రెయిన్ మీడియా తెలిపింది. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించింది. రష్యన్ దళాలు ఉక్రెయిన్‌లోని ఒడెసా నగరంపై 20కి పైగా డ్రోన్లు, పదుల సంఖ్యలో క్షిపణులు ప్రయోగించింది. దాంతో భారీ ఆస్తి నష్టం సంభవించింది. ఈశాన్య సుమీ ప్రాంతంలో కీలకమైన మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. అయితే ఈ యుద్ధం సమయంలో తమకు అండగా ఉంటూ ఆయుధాలను సరఫరా చేస్తున్న మిత్ర దేశాలకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపారు. రష్యాతో జరుగుతున్న యుద్ధాన్ని ఎదుర్కోవడానికి ఉక్రెయిన్‌కు ఆస్ట్రేలియా ఆయుధ సాయం చేస్తోంది. ఇందులోభాగంగా శనివారం కీవ్‌కు %వీ1ూ%1 అబ్రమ్స్ ట్యాంకులను అందజేసింది. ఇతర సామగ్రిని రాబోయే నెలల్లో పంపనున్నట్లు ఆస్ట్రేలియా రక్షణమంత్రి రిచర్డ్ మార్లెస్ పేర్కొన్నారు. కీవ్‌పై మాస్కో చేస్తున్న చట్టవిరుద్ధమైన, అనైతిక దండయాత్రకు వ్యతిరేకంగా తాము ఈ సాయాన్ని అందిస్తున్నామని ఆస్ట్రేలియా రక్షణ మంత్రి తెలిపారు.

### 2027 నాటికి మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా భారత్



**ఇంటర్నెట్ డెస్క్:** ఎన్డీఏ పాలనలో భారత్ ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ.. వేగంగా ముందుకు వెళ్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. 2027 నాటికి దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. 2014లో భాజపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. పదేళ్లలో దేశాభివృద్ధిలో 60శాతం పెరుగుదల చోటుచేసుకుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 45వేల కిలో మీటర్ల రైల్వే లైన్లు, రోడ్లు నిర్మించామని అమిత్ షా అన్నారు. ప్రధానిగా ఉన్న సమయంలో అటల్ బిహారీ వాజ్‌పేయి దేశాన్ని 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చితే.. మోదీ దానిని నాలుగో స్థానానికి తీసుకువచ్చారన్నారు. త్వరలో భారత్‌ను ప్రపంచంలోనే మూడో ఆర్థిక శక్తిగా మార్చేందుకు తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడతానని ప్రధాని మోదీ ప్రతిజ్ఞ చేశారని.. దానికోసం తామందరం పని చేస్తున్నామని అన్నారు. దేవభూమిగా పేరుగాంచిన ఉత్తరాఖండ్‌కు రానున్న రోజుల్లో ప్రపంచం నలుమూలల నుంచి అనేక మంది పర్యాటకులు వచ్చేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. దేశ ఆర్థిక వృద్ధిని తెలియజేసే ఐఎంఎఫ్ అంచనాలను ఉటంకిస్తూ..అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే ప్రపంచ ఆర్థిక ర్యాంకింగ్స్‌లో మనకంటే ముందు ఉన్నాయని అమిత్ షా అన్నారు. ఇదే విధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలో జర్మనీని దాటుకొని.. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని పేర్కొన్నారు. ఇందుకోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వ్యాపార నిర్వహణ, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచంలోని వివిధ కంపెనీలను ఆహ్వానించడం మొదలైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### వచ్చే వారం యూకే పర్యటనకు మోదీ




**న్యూఢిల్లీ:** రెండు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వచ్చే వారం యూకే వెళ్లనున్నారు. జూలై 23 నుంచి 26 వరకు యునైటెడ్ కింగ్డమ్‌తోపాటు, మాల్దీవుల్లో మోదీ పర్యటిస్తారు. ఇందులో భాగంగా జూలై 23-24 తేదీల్లో యూకే వెళ్తారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయనున్నారు. అదేవిధంగా రక్షణ, భద్రతా రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను విస్తరించుకునేందుకు యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో చర్చలు జరుపనున్నారు. మూడేండ్ల చర్చల ఫలితంగా గత మే నెలలో భారత్-యూకేల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీనిద్వారా యూకేలో భారతీయ వస్తుసేవలకు మార్కెట్ పెరగనుంది. అలాగే ఇండియాలో బ్రిటిష్ కంపెనీల ఉత్పత్తులు, సేవల లభ్యత అధికం కానుంది. ఎఫ్‌టీఏ వల్ల రెండు దేశాల్లో ఉద్యోగాలు, అభివృద్ధి రేటు, ఎగుమతులు పెరుగుతాయి. ఈ ఒప్పందంతో భారత్ నుంచి యూకేకు ఎగుమతి అయ్యే వివిధ రకాల సరకుల్లో 99శాతం వాటిపై సుంకాలు (టారిఫ్‌లు) రద్దవుతాయి. ఇక యూకే నుంచి భారత్ దిగుమతి చేసుకునే విస్కీ, కార్ల వంటి 90 శాతం ఉత్పత్తులపై సుంకాలు తగ్గనున్నాయి. యూకే పర్యటన అనంతరం ప్రధాని మోదీ మాల్దీవులకు చేరుకోనున్నారు. జూలై 25-26 తేదీల్లో ఆ దేశంలో పర్యటించనున్నారు. 60వ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవుతారు. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు భారత్ పట్ల అనుసరించిన వ్యతిరేక వైఖరి కారణంగా గతేడాది ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. చైనా అనుకూలుడిగా పేరున్న ముయిజ్జు అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత టర్కీ, చైనాల్లో పర్యటించారు. ఆ తర్వాత భారత్ బలగాలు మాల్దీవులను విడిచివెళ్లిపోవాలని షరతు విధించిన విషయం తెలిసిందే. ఈ ప్రతిష్ఠంభన తర్వాత ప్రధాని మోదీ మాల్దీవుల్లో పర్యటించడం ఇదే మొదటిసారి.

### ఏకపక్ష ఆంక్షలను ఎప్పటికీ పాటించబోం



**ఇంటర్నెట్ డెస్క్:** రష్యా ఇంధన దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు చెందిన భారత చమురు రిఫైనరీపై ఐరోపా సమాఖ్య (ఈయూ) ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అయితే ఈయూ చర్యలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ద్వంద్వ ప్రమాణాలు పాటించడం మంచిది కాదని.. ముఖ్యంగా ఇంధన వాణిజ్య విషయంలో అలా చేయడం తగదని వ్యాఖ్యానించింది. ఏకపక్షంగా విధించే ఆంక్షలను భారత్ ఎప్పటికీ పాటించదని పేర్కొంది. దేశంలోని పౌరుల ప్రాథమిక అవసరాలను తీర్చడానికి వారికి ఇంధన భద్రతను అందించడం కేంద్ర ప్రభుత్వం ముఖ్య బాధ్యతగా అభివర్ణించింది. ఐరోపా సమాఖ్య తగ్గించిన ధరల పరిమితి ప్రస్తుతం బ్యారెల్‌కు 60 డాలర్లుగా నిర్ణయించింది. అంటే రష్యా తన ముడిచమురును భారత్ వంటి దేశాలకు తక్కువ ధరలకే విక్రయించాల్సి వస్తుంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద చమురు ఉత్పత్తిదారుగా రష్యా ఉంది. తాజా నిర్ణయంతో భారత్ లబ్ధి పొందనుంది. మన దేశం మొత్తం చమురు దిగుమతుల్లో రష్యా వాటా దాదాపు 40 శాతంగా ఉంది. మొదటిసారిగా భారత్‌లో అతిపెద్ద రాస్‌నెఫ్ట్ రిఫైనరీ కోసం ఫ్లాగ్ రిజిస్ట్రీని నియమిస్తున్నామని ఈయూ ఫారిన్ పాలసీ చీఫ్ కాజా కల్లాస్ పేర్కొన్నారు. తాము రష్యాపై కఠిన వైఖరితో ఉన్నామని.. ఇప్పటివరకు ఆ దేశంపై విధించిన బలమైన ఆంక్షల్లో ఇదీ ఒకటని కల్లాస్ వెల్లడించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగిస్తున్నందుకు క్రెమ్లిన్ యుద్ధ బడ్జెట్‌ను మరింత తగ్గిస్తున్నామని.. నిధులు అందకుండా రష్యా బ్యాంకులపై పరిమితులు విధిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే షాడో ఫ్లీట్ నౌకలపై ఆంక్షలు పెట్టినట్లు వెల్లడించారు. మరోవైపు రష్యాతో వాణిజ్య బంధాన్ని తెంచుకోకుంటే సుంకాలు విధిస్తామంటూ నాటో చీఫ్ చేసిన వ్యాఖ్యల పైనా ఇప్పటికే భారత్ ఘాటుగా స్పందించిన విషయం తెలిసిందే.

# గేమ్ ఛేంజర్‌గా రింగ్ రైలు

-మొదటిపేజీ తరువాయి

పొడవైన రైలు మార్గం, సికింద్రాబాద్ నుంచి విజయవాడ, గుంటూరు, వరంగల్, నిజామాబాద్, మెదక్, ముంబై, వికారాబాద్ వంటి ఆరు కీలక రైలు మార్గాలతో అనుసంధానం కానుంది. దేశంలోనే మొట్టమొదటి రింగ్ రైలు ప్రాజెక్టుగా, ఇది హైదరాబాద్‌లోని ప్రధాన రైల్వే స్టేషన్లపై ఒత్తిడిని తగ్గించడంతో పాటు, చుట్టుపక్కల జిల్లాలకు సమర్థవంతమైన కనెక్టివిటీని అందిస్తుంది. ఈ ప్రాజెక్టు 8?10 జిల్లాలను (మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, యాదాద్రి?భువనగిరి, సిద్దిపేట, జనగామ, కామారెడ్డి) కలుపుతూ, కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణంతో ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుంది. ఇది స్థానిక వ్యవసాయ, వ్యాపార, విద్య, ఆరోగ్య, పర్యాటక రంగాలను బలపరుస్తుంది, రైస్, మొక్కజొన్న, పత్తి, పసుపు వంటి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఊతమిచ్చే అవకాశం ఉంది. ఈ రైలు మార్గం ప్రధానంగా గూడ్స్ రైళ్లను సికింద్రాబాద్, హైదరాబాద్, నాంపల్లి స్టేషన్ల గుండా వెళ్లకుండా ఇతర రూట్లలోకి మళ్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనివల్ల ఈ స్టేషన్లపై ఒత్తిడి తగ్గి, సరుకు రవాణా సమర్థత పెరుగుతుంది. సిమెంట్, క్లింకర్ వంటి పరిశ్రమలకు ఈ మార్గం ఒక వరంగా మారనుంది.దక్షిణ మధ్య రైల్వే మూడు ఎలైన్మెంట్ ఆప్షన్లను ప్రతిపాదించింది, వీటిలో ఆప్షన్?2 జనగామ, కామారెడ్డి జిల్లాలను కూడా కలుపుతుంది. ఈ ఆప్షన్లు వివిధ జిల్లాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడ్డాయి, తుది ఎలైన్మెంట్ ఖరారు కోసం విశ్లేషణ జరుగుతోంది. ఈ ప్రాజెక్టు హైదరాబాద్‌లోని రద్దీని తగ్గించడంతో పాటు, రీజనల్ రింగ్ రోడ్‌తో సమన్వయంతో కొత్త శివారు పట్టణాలు, పారిశ్రామిక జోన్ల అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఇది రాష్ట్రంలోని సామాజిక?ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేస్తూ, హైదరాబాద్‌ను ఒక ప్రపంచ స్థాయి నగరంగా మరింత బలోపేతం చేస్తుంది.

# హుస్నాబాద్‌లో 'స్టీల్ బ్యాంక్'



కరీంనగర్ : సరికొత్త కార్యక్రమానికి పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి దిశగా అడుగు వేసింది. స్టీల్ సామాగ్రి వాడకం తప్పని సరి చేసేలా వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతల ను అప్పగిం చింది. ప్లాస్టిక్?.. ప్రతి ఒక్కరి జీవితంలో విడదీయలేని భాగంగా మారిపోయింది. ఆహార పదార్థాలు, పానీయాలను ప్యాక్ చేయటం దగ్గరి నుంచి ప్రతి వస్తువు తయారీలోనూ దీన్ని వాడుతున్నారు. ఓవైపు ప్లాస్టిక్ తో అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నప్పటికీ? పరిస్థితుల్లో పెద్దగా మార్పులు రావటం లేదు. ముఖ్యంగా ఫంక్షన్ల వేళ? సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తెగ వాడేస్తున్నారు. తద్వారా ఆరోగ్యానికి కాదు? పర్యావరణ సమస్యలు కూడా రెట్టింపువు తున్నాయి. రోజురోజూ ప్లాస్టిక్ కాలుష్యం పెరిగిపోతున్న నేపథ్యంలో?. పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్టీల్ సామాగ్రి వాడకం తప్పని సరి చేసేలా వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా హుస్నాబాద్ నియోజవర్గ పరిధిలోని 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలను అప్పగించింది.ఇక నుంచి నియోజకవర్గ పరిధిలో జరిగే పెళ్ళిళ్ళు, శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించే దిశగా ముందుకెళ్లనున్నారు. వీటికి బదులుగా స్టీల్ సామాగ్రిని వాడేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ స్టీల్ బ్యాంక్ లో?. టిఫిన్ ప్లేట్స్,లంచ్ ప్లేట్స్ ,వాటర్, టీ గ్లాస్ లు, కప్స్, డిష్ లు ,బకెట్లు , చెంచాలు ,వంటలకు అవసరమైన గిన్నెలు తదితర వస్తువులు అందుబాటులో ఉంటాయిప్లాస్టిక్‌కు బదులు స్టీల్ వాడకాన్ని ప్రోత్సహించే దిశగా ఈ స్టీల్ బ్యాంకులు పని చేస్తాయి. మంత్రి పొన్నం చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ద్వారా ప్రజా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజారోగ్యం దిశగా ఈ తరహా కార్యక్రమం చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పోన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారుతెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారికి స్వాగతం. హుస్నాబాద్ నియోజకవర్గం గ్రామీణ ప్రాంత నియోజకవర్గం. ఇక్కడ 160 గ్రామాలు ఉన్నాయి.

270 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నాం.. అందులో 500,400,300 కిట్స్ ఉన్నాయి. ఈ జిల్లా ఆదర్శంగా ఉండాలని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాను. నా నియోజకవర్గంలో ఎవరూ అనారోగ్యం బారిన పడకుండా ఉండాలని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాను" అని చెప్పుకొచ్చారు."340 హోటల్ లలో 3400 స్టీల్ గ్లాస్ లు పంపిణీ చేశాం. 74 వేల రైస్ ప్లేట్స్ ఈ నియోజకవర్గంలో పంపిణీ చేస్తున్నాం. నియోజకవర్గం ప్లాస్టిక్ రహితంగా ఉండాలని అధికారులను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ నిషేధించేలా స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాం. ప్లాస్టిక్ దూరం పెడితే మీరు అనారోగ్యాలను దూరం పెట్టినట్టే. నన్ను ఆశీర్వదించి గెలిపించిన మీకు అండగా ఉంటా. మట్టి పత్రాలు ప్రోత్సహించే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. ప్లాస్టిక్ వాడడం మంచిది కాదు అని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు చూపించాలి" అని మంత్రి పొన్నం వివరించారు. ప్లాస్టిక్ ను దూరం పెడితేనే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్లాస్టిక్ ను దూరం పెట్టేలా మంత్రి పొన్నం ప్రభాకర్ స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని ప్రశంసించారు. పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు."ప్లాస్టిక్ తో మనకు ఇబ్బందులు వస్తాయి. కాన్సర్ తో పాటు ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. కరోనా తరువాత ఆరోగ్యం మీద చాలా అవగాహన వచ్చింది. ఒకే సారి 70 వేల మంది తినేలా ఈరోజు స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మన కంటే ముందు తరం వారు చాలా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకున్నారు. వారి చాలా ఆరోగ్యంగా ఉన్నారు" అని మంత్రి సురేఖ గుర్తు చేశారు."ప్లాస్టిక్ వందల సంవత్సరాలు భూమిలో కలిసిపోవు. భూమి ,నీటి కాలుష్యాన్ని చేస్తాయి. మురుగు నీరు వెళ్లకుండా అడ్డుపడుతుంటాయి. మీ ఆకలి తన ఆకలి అనుకొని సేవ చేసే వ్యక్తి పొన్నం ప్రభాకర్. వారి నాన్న పేరు మీద స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నారు. మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేయటం దుర దృష్టితో ఆలోచించిన వ్యక్తి. ఇక నుండి ప్లాస్టిక్ మేము ముట్టుకోము అని మహిళలకు ప్రమాణం చేయాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను మన జీవితంలో నుండి దూరం చేయాలి" అని మంత్రి కొండా సురేఖ కోరారు.

# కవితను వాస్తు దోషం పీడిస్తోందా



హైదరాబాద్ : ఇంటి వాస్తు.. ఇది చాలామంది నమ్మకం. ఈ వాస్తు బాగుంటేనే మనకు మంచి జరుగుతుంది అని.. తాము చేసే అన్ని కార్యక్రమాలలో విజయం సాధిస్తామని నమ్ముతూ ఉంటారు. అందులో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన ఎమ్మెల్సీ కవిత కూడా వాస్తు మార్పులు చేయిస్తున్నారు. గతంలో ఎంపీగా ఉన్న సమయంలో ఆమె హైదరాబాదులో గాంధీనగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండేవారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా కవితకు సరైన నివాసం లేదు. అప్పటి ఎన్నికల్లో ఆమె తన సిట్టింగ్ స్థానం అయిన నిజామాబాద్ పార్లమెంటు నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత బంజారా హిల్స్‌లోని నంది నగర్‌లో సొంత ఇంటిని నిర్మించుకున్నారు కవిత. అయితే ఆ ఇంట్లోకి వెళ్లిన నాటి నుంచి ఆమెకు సరిగ్గా కలిసి రాలేదని ప్రచారం జరుగుతుంది. దాదాపు రెండు సంవత్సరాల పాటు దగ్గరుండి ఎంతో ఇష్టంగా కట్టించుకుని ఇంట్లోకి గృహప్రవేశం చేసిన కవితకు.. ఆ తర్వాత నుంచి ఇబ్బందులు మొదలయ్యాయని ఆమె అనుచరులు చెబుతూ ఉంటారు. ఆ ఇంట్లోకి వచ్చిన నాటి నుంచి ఈడి కేసులు, సిబిఐ కేసులతో ఆమె సతమతమైంది. నందినగర్‌లోని తన ఇంట్లో ఉన్న సమయంలోనే ఈడి అధికారులు ఆమెను అరెస్టు చేసి ఢిల్లీకి తీసుకెళ్లారు. ఆ తర్వాత దాదాపు ఆరు నెలపాటు జైలు జీవితం గడిపిన కవిత ..మళ్లీ అదే ఇంటికి వచ్చారు. జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత పార్టీ కార్యక్రమాల్లో ఆమెకు స్థానం దక్కడం లేదని కొంత నిరాశకు గురై తన తండ్రికి లేఖ రాశారు కవిత. తర్వాత పార్టీని, కేటీఆర్‌ని, హరీష్ రావుని ఇన్ డైరెక్ట్‌గా విమర్శిస్తూ వస్తున్నారు.అయితే కవిత ఇంతలా విమర్శలు చేస్తున్నా? బిఆర్ఎస్ అగ్ర నేతలతో పాటు అందరూ లైట్ తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కవిత ఓ సిద్ధాంతి సూచనల మేరకు వాస్తు మార్పులకు సిద్ధమయ్యారు. నెల క్రితమే తన ఇంటి పక్కనే ప్రారంభించిన తెలంగాణ జాగృతి కార్యాలయంలో కూడా వాస్తు మార్పులు చేపట్టారు. ప్రధానంగా ఆమె ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి ముందు గోడను తొలగించారు. ఈ మధ్యకాలంలోనే పూజ కార్యక్రమాలు పూర్తి చేసి మొదలుపెట్టిన జాగృతి కార్యాలయం ఎంట్రెన్స్ కూడా పక్కకు మార్చారు. ఇక ప్రస్తుతం ఆమె నివాసం ఉంటున్న ఇంట్లోకి ప్రవేశించే ప్రధాన ద్వారాన్ని పక్కకు మార్చుతున్నారు. ఇప్పుడు వాయువ్య మూలలో ఉన్న ప్రధాన ద్వారాన్ని ఇంటి మధ్యలోకి మారుస్తున్నారు. పైన ఉన్న ఇల్లు సింహద్వారానికి ఎదురుగా.. ఈ ప్రధాన ద్వారం వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా తన ఇంట్లో నుంచి జాగృతి కార్యాలయంలోకి వెళ్లడానికి కూడా ప్రత్యేక ద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఆషాడ మాసం పూర్తయి? శ్రావణమాసం వచ్చేలోపు ఈ వాస్తు మార్పులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు ఎమ్మెల్సీ కవిత.ఇప్పుడు తనకు మంచి జరగడం లేదని.. త్వరలో తనకు మంచి రోజులు రాబోతున్నాయని చెబుతున్నారు ఎమ్మెల్సీ కవిత. ఇంటి వాస్తు బాగా లేకపోవడం వల్లే ఇబ్బందుల పాలవుతుందని కవిత అనుచరులు కూడా అనుకుంటున్నారు. నిజంగా వాస్తు దోషమే కవితకు బ్యాడ్ డేస్ తీసుకొచ్చిందా.. తాజా మార్పులతో మళ్లీ ఆమె ట్రాక్‌లోకి వస్తారా..? లెట్స్ వెయిట్ అండ్ సీ.

## బోల్సొనారోపై ఆంక్షలు..
## బ్రెజిల్ 'జడ్జి' వీసా రద్దు చేసిన అమెరికా

ఇంటర్నెట్ డెస్క్: బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారో కాలి చీలమండకు ఎలక్ట్రానిక్ పర్యవేక్షక పరికరాన్ని అమర్చి ఆయన కదలికల్ని గమనించాలని ఆ దేశ సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ చర్యలపై అమెరికా దీటుగా స్పందించింది. బోల్సొనారోపై ఆంక్షలు విధించిన బ్రెజిల్ న్యాయమూర్తి వీసా రద్దు చేసింది. అంతకుముందు ట్రంప్ స్పందిస్తూ.. తన మిత్రుడైన బోల్సొనారో పట్ల బ్రెజిల్ న్యాయవ్యవస్థ అన్యాయంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు బోల్సొనారోపై బ్రెజిల్ సుప్రీం ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రుబియో ఆరోపించారు. న్యాయస్థానం చర్యలు బ్రెజిలియన్ల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే కాకుండా అమెరికన్లను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నమేనని మండిపడ్డారు. బోల్సొనారోపై ఆంక్షలు విధించిన జడ్జితోపాటు ఆయనకు మద్దతుగా నిలిచిన న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులకు కూడా వీసా ఆంక్షలు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

## తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. నూతన సీజేగా ప్రమాణం చేసిన ఏకే సింగ్ కు అభినందనలు తెలియజేశారు. కాగా ఇటీవల దేశంలో ఐదుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులను బదిలీ చేస్తూ, ఐదు హైకోర్టులకు కొత్త సీజేలను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణతో పాటు త్రిపుర, మద్రాస్, రాజస్థాన్ హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులు బదిలీ అవ్వగా.. మధ్యప్రదేశ్, ఝార?ండ్, కర్ణాటక, గువాహటి, పట్నా హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు నియమితులయ్యారు.

**ఏకే సింగ్ గురించి క్లుప్తంగా...**

న్యాయకోవిదుల కుటుంబంలో మూడో తరానికి చెందిన జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ 1965 జూలై 7న డాక్టర్ రాంగోపాల్‌సింగ్, డాక్టర్ శ్రద్ధ సింగ్ దంపతులకు జన్మించారు. ఆయన తల్లివైపు కుటుంబానికి చెందిన తాత జస్టిస్ బీపీ సిన్హా సుప్రీంకోర్టు ఆరో ప్రధాన న్యాయమూర్తిగా, మరో తాత అయిన జస్టిస్ శంభుప్రసాద్ సింగ్ పట్నా హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. సమీప బంధువులైన జస్టిస్ బిశ్వేశ్వర్ ప్రసాద్, జస్టిస్ శివకీర్తి సింగ్ సుప్రీంకోర్టు జడ్జీలుగా పనిచేశారు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందిన ఏకే సింగ్ 1990లో ఉమ్మడి పట్నా హైకోర్టులో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1990 నుంచి 2000 వరకు పట్నా హైకోర్టులో, 2001 నుంచి 2012 వరకు జార?ండ్ హైకోర్టులో న్యాయవాదిగా పలు కీలక కేసులు వాదించారు. 2012లో జార?ండ్ హైకోర్టు అదనపు న్యాయయమూర్తిగా, 2014లో శాశ్వత న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 2022లో జార?ండ్ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా సేవలు అందించి, 2023లో త్రిపుర హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా పదోన్నతి పొందారు. తాజాగా తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై రానున్నారు.

## 'ఇది ఎన్నో ఏళ్ల కల.. దాన్ని ప్రధాని మోదీ సాకారం చేశారు'

-మొదటిపేజీ తరువాయి

నిలుస్తుంది. భారత్ లోనే అతిపెద్ద మెగా మ్యాన్ ఫ్యాక్టరీగా కాజిపేట్‌ను రూపొందిస్తున్నాం.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాలతో మరింత అభివృద్ధి చేస్తాం' అని అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**'40 ఏళ్ల ఓరుగల్లు వాసుల కల సాకారమైంది'**

40 ఏళ్ల ఓరుగల్లు వాసుల కల సాకారమైందన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. ' వ్యాగన్ తయారీ, కోచ్‌ల తయారీ, ఓవర్ హాలింగ్ మూడు యూనిట్లు మంజూరు చేశాం. మూడువలే మందికి నేరుగా ఉపాధి కలుగుతుంది. ఓరుగల్లు అభివృద్ధి కోసం కేంద్రం ఎన్నో నిధులు ఇచ్చింది. మోదీ గ్యారంటీ అంటే తప్పకుండా నెరవేరతుంది. వేయి స్తంభాల మంటపం, రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేశాము.త్వరలో వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్ వస్తుంది. వరంగల్‌కు మోదీ ఏం ఇచ్చారో.. వరంగల్‌కు వచ్చి చూసి మాట్లాడాలి. తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్స్ అభివృద్ధి చేశాం. మరిన్ని రైల్వే లైన్స్ అభివృద్ధికి పనులు చేస్తున్నాం. వరంగల్ అభివృద్ధి, తెలంగాణ అభివృద్ధి పట్ల బీజేపీ కమిట్మెంట్‌తో ఉంది. స్థానికంగా భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ సిఫార్సు చేస్తే ఉద్యోగాలు కల్పిస్తాం' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## నేను ఎవరికీ భయపడేది లేదు

-మొదటిపేజీ తరువాయి

బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని గుర్తుచేశారు ఎంపీ ఈటల రాజేందర్. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. దేశ ప్రధాని మోదీ వ్యక్తుల కోసం కాకుండా.. వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని నొక్కిచెప్పారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. వారు ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని అని విమర్శించారు ఎంపీ ఈటల రాజేందర్. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుపాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటుందని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం



హైదరాబాద్: నగరంలో ఇవాళ కూడా పలు ప్రాంతాల్లో వర్షం మొదలైంది. ఉప్పల్, తార్నాక, సీతాఫల్‌మండి, చిలకలగూడ, సికింద్రాబాద్, మారేడుపల్లి, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, బొల్లారం, అల్వాల్, ఎల్‌బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్‌లో కుండపోత వర్షం కురుస్తోంది. తెలంగాణలో 9 జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. రాబోయే రెండు గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.
ఆదిలాబాద్, హైదరాబాద్, జనగాం, మహబూబ్‌నగర్, మెదక్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, నల్గొండ, రంగారెడ్డి, యాద్రాది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయ్యింది. ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాలకు మినహా అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ అయ్యింది. కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనీ బీరంగూడ, ఆర్‌సీ పురం, మియాపూర్, సెరిలింగంపల్లి, చంద్రాయణగుట్ట, హయత్‌నగర్, బాలాపూర్, శంషాబాద్, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో చెదురుమదురుగా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా, శుక్రవారం ఏకధాటిగా నాలుగు గంటల పాటు కురిసిన వానతో నగరంలో పలు ప్రాంతాలు నీట మునిగిన సంగతి తెలిసిందే. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే జలదిగ్బంధంలో ఉన్న ప్యాట్నీ సింధీ కాలనీలో బోట్ల సాయంతో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. కంటోన్మెంట్ సిబ్బంది మోటార్ల సహాయంతో నీళ్లను తొలగిస్తున్నారు. నాలా రిటైనింగ్ వాల్ కట్టకపోవడంతోనే ఇళ్లలోకి వర్షపు నీరు చేరినట్లు స్థానికులు చెబుతున్నారు.

# సంపాదకీయం

## నాటో మొరటు భాష!

ఆర్నెల్లు సావాసం చేస్తే వారు వీరవుతారంటారు. కానీ ఆర్నెల్ల నిరీక్షణ తర్వాత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో కొద్దో గొప్పో సయోధ్య కుదిరేసరికి నాటో కూటమి ఆయన లక్షణాలు పుణికి పుచ్చుకున్నట్టు కనబడుతోంది. రష్యాతో వాణిజ్యం సాగిస్తే వంద శాతం సుంకాలు విధిస్తామని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రూట్ భారత్, చైనా, బ్రెజిల్ దేశాలకు చేసిన హెచ్చరిక దీన్నే చాటు తోంది. ట్రంప్‌తో నాలుగు రోజులక్రితం భేటీ అయ్యేవరకూ తన భవిష్యత్తు ఏమవుతుందోనన్న బెంగతో నాటో దిగాలుగా, అయోమయంగా వుంది. ఎందుకంటే నాటో ఖర్చులో సింహభాగం అమెరికాదే. అది తప్పుకున్న మరుక్షణం సంస్థ కుప్పకూలుతుంది. ట్రంప్ ప్రసన్న వదనంతో పలక రించేసరికి పులకరించి తన స్థాయి ఏమిటన్నది నాటో మరిచిందని రూట్ మాటలు చెబుతున్నాయి. ఈ మూడు దేశాలూ యుద్ధం వద్దని రష్యాకు నచ్చజెప్పాలట. లేనట్టయితే ఆ పర్యవసానాలు ఈ దేశాలూ ఎదుర్కొనాల్సి వస్తుందట. ఇంకా వలస పాలన మాటున దోపిడీ సాగించిన నాటి రోజులే వున్నాయని రూట్ భ్రమపడుతున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని ఎవరూ సమర్థించరు. అలాగే గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం, ఇటీవల ఆ దేశమే ఇరాన్‌పై చేసిన దాడి, దానికి వత్తాసుగా అమెరికా సాగించిన దాడులు అంగీకరించరు. నాటో దన్నుతో ఉక్రె యిన్ కావాలని రష్యాతో గిల్లికజ్జాలకు దిగిన వైనం అందరికీ తెలుసు. తమ చేతికి మట్టి అంటకుండా రష్యాను దెబ్బతీసి, దాన్ని సర్వనాశనం చేయగలమన్న భ్రమలో యూరప్ దేశాలు ఉక్రెయిన్‌ను ఉసిగొల్పాయి. కానీ మూడేళ్లయినా ఆ యుద్ధం ఆగకపోవటంతో యూరప్ దేశాలకు దిక్కు తోచటం లేదు. ఆ నిరాశా నిస్పృహల పర్యవసానంగానే నాటో కూటమి అతిగా మాట్లాడుతోంది. అటువంటి బెదిరింపులకు దిగేందుకు తనకున్న అర్హతేమిటో నాటో గమనించుకోలేదు. 1949లో ఆవిర్భావం మొదలుకొని దాని చరిత్రంతా దురాక్రమణలు, యుద్ధాలే. నిక్షేపంగా వున్న లిబియాపై చమురు, సహజవాయు నిక్షేపాల్ని కొల్లగొట్టడానికి దండెత్తి, రసాయన ఆయుధాలున్నా యంటూ ఆరోపించి, పాలకుడు గడాఫీని దారికి తెచ్చుకుని, ఆయన నిరాయుధుడు కాగానే సాయుధ ముఠాలను ఎగతోసింది నాటోయే. ఆ ముఠాలతో ఆయన్ను అత్యంత అమానుషంగా హత్య చేయించింది కూడా నాటోయే. 2011 మొదలుకొని ఇప్పటివరకూ ఆ దేశం అంతర్యుద్ధంతో సతమతమవుతోంది. బోస్నియా, హెర్జ్‌గోవినా, కొసావో, అఫ్గాన్, ఇరాక్, సోమాలియా తదితర చోట్ల అమెరికాతో కలిసి, విడిగా నాటో సృష్టించిన కల్లోలం సామాన్యమైంది కాదు. ఈ యుద్ధాల్లో లక్షలాది మంది పౌరులు మరణించారు. రష్యా%-%ఉక్రెయిన్ లడాయిలోఉక్రెయిన్‌కు సైనిక, ఆర్థిక సాయాన్నందిస్తూ ఈ యుద్ధం ఆరకుండా కాపాడుతున్నది కూడా నాటోయే. అలాంటి సంస్థ ఏ అర్హతతో మననూ, వేరే దేశాలనూ బెదిరిస్తుంది? నాటో అనేది పుట్టుకనుంచీ అమెరికా కోసం, దాని ప్రయోజనాల పరిరక్షణ కోసం పనిచేస్తున్న పెద్ద పోలీస్. ఒక సైనిక కూటమిగా వుంటూ ప్రపంచ దేశాలపై ఆంక్షలు విధించటం సాధ్యమనే నాటో అనుకుంటున్నదా? ఆ పని యూరప్ దేశాలది. కానీ వాటికి హెచ్చరించటం సంగతలా వుంచి అడిగే ధైర్యం కూడా లేదు. ఒకనాడు సంపన్న రాజ్యాలుగా చలామణి అయిన యూరప్ దేశాలు ఇప్పుడు ఉత్పాదకతను పెంచటం ఎలాగో... అరకొర ఆర్థిక వ్యవస్థలతో ప్రజానీకంలో పెరుగుతున్న అసంతృప్తిని చల్లార్చటం ఎలాగో అర్థంకాక తలలు పట్టుకుంటున్నాయి. ఈ దేశాలతో కూడిన నాటో మాత్రం పెద్ద మాటలు మాట్లాడుతోంది. ఇన్నేళ్ల అమెరికా సాహచర్యంతో ఇష్టాను సారం బడుగు దేశాలపై బలప్రయోగం చేయటం అలవాటైన నాటోకు ఈ ప్రపంచంలో ఐక్యరాజ్య సమితి, భద్రతామండలి వంటి అంతర్జాతీయ వేదికలున్నాయని కూడా గుర్తున్నట్టు లేదు. ఆంక్ష లైనా, విధినిషేధాలైనా వాటిద్వారా అమలు కావాలి. అదనంగా ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) వంటివి వున్నాయి. రష్యాతో వ్యాపారం చేయాలో లేదో అమెరికా, యూరప్‌సొంతంగా నిర్ణయించుకోవచ్చు. అందులో ఎవరూ జోక్యం చేసుకోలేరు. కానీ మేమే కాదు... ఎవరూ వ్యాపారం చేయకూడదంటే చెల్లదు. తన ఇంధన అవసరాలేమిటో, దాన్ని నెరవేర్చుకోవటానికి అనుసరించాల్సిన వ్యూహమేమిటో భారత్ ఆలోచించుకుంటుంది. రష్యాపై అమెరికా ఆంక్షలు విధించినా మన దేశం బేఖాతరుచేసింది. రష్యా చవగ్గా అమ్మజూపిన ముడి చమురు, సహజ వాయువు కొనుగోలు చేసింది.క్రితంతో పోలిస్తే 2023లో రష్యా నుంచి చమురు, సహజవాయు దిగుమతులు 1,500 శాతం పెరగటానికి ఇదే కారణం. చైనా, బ్రెజిల్ కూడా ఈ దోవనే వెళ్లాయి. రష్యాను ఏకాకిని చేయాలన్న పాశ్చాత్య ప్రపంచం కలల్ని బద్దలుకొట్టాయి. మన విదేశాంగ శాఖ నాటో ద్వంద్వ ప్రమాణాలను సరిగానే ఎత్తిచూపింది. ప్రజల ఇంధనావసరాలు మినహా తమకేదీ ప్రాముఖ్యంగల అంశం కాదని జవాబిచ్చింది. ఒకప్పుడు 27 దేశాల నుంచి ముడి చమురు కొనుగోలు చేసిన మన దేశం, ఇప్పుడు 40 దేశాలనుంచి కొంటున్నది. రష్యాపై తీసుకొచ్చిన అభిశంసనపై ఓటింగ్ జరిగినప్పుడల్లా ఐక్యరాజ్యసమితిలో మన దేశం గైర్హాజరైంది. అదే సమయంలో యుద్ధాన్ని విరమించాలని రష్యా అధినేత పుతిన్‌కు నచ్చజెప్పింది. అదే సలహా ఉక్రెయిన్‌కు కూడా ఇచ్చింది. ఇవి తెలియకుండా ఇష్టానుసారం మాట్లాడటం, హెచ్చరికలు జారీ చేయటం తగదని నాటో గుర్తించాలి. తెలిసీ తెలియ కుండా తగుదునమ్మా అని జోక్యం చేసుకుంటే వున్న పరువు కాస్తా పోతుందని గుర్తెరగాలి.

# గ్రామ పంచాయతీ వ్యవస్థ గాడిన పడేనా




తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అత్యంత కీలకమైన మన గ్రామ పంచాయతీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కర్ణుడి చావుకి అనేక కారణాలు అన్నట్లు దానికి అనేక కారణాలు ఉన్నాయి. 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ యాక్ట్ (టీపీఆర్ఏ) రూపకల్పన చేసుకున్నాం. ఈ చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 12,791 గ్రామ పంచాయతీలు కొత్తగా ఏర్పడ్డ పంచాయతీలతో సహా, 634 మండల పరిషత్‌లు, 31 జిల్లా పరిషత్తులకు ఎన్నికలు జరుపుకున్నాం. ఇక స్థానిక సంస్థల అభివృద్ధి మూడు పువ్వులు ఆరు కాయలుగా జరుగుతుందని భావించాం.

కొత్తగా ఎన్నికైన సర్పంచులు కూడా పనులు చేయడంలో ఉత్సాహం చూపించారు. ఒక రకంగా మొదటి రెండు సంవత్సరాల కాలంలో అటు కేంద్రం విడుదల చేసే నిధులు, ఇటు రాష్ట్రం ఇవ్వాల్సిన గ్రాంట్లు సకాలంలో రావడంతో తెలంగాణలోని గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న భూములను వినియోగంలోకి తెచ్చారు. ప్రతి గ్రామ పంచాయతీలో వైకుంఠ ధామం, క్రీడా ప్రాంగణం, డంపింగ్ యార్డ్, పంచాయతీ భవనాలు, రైతు వేదికలు నిర్మాణం చేశారు. ప్రతి పంచాయతీ ఒక వాహనం కొనుగోలు చేయటంతో పాటు గ్రామ పారిశుధ్య నిర్వహణకు గాను స్వల్పవేతనాలపై సిబ్బందిని నియమించింది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శిని నియమించింది. పంచాయతీ స్థాయిని బట్టి వాహనాన్ని, పారిశుధ్య సిబ్బందిని నియమించారు. ఈ వ్యవహారం, హడావిడి చూసిన సర్పంచ్‌లు నిధులు సకాలంలో అందకపోయినా అప్పులు తెచ్చి ఉరుకులు పరుగులపై పనులు చేయించారు. మరికొందరైతే మరోసారి మనమే ఎన్నిక కాలేమా! అన్న ధీమాతో ముందస్తు ఖర్చు పెట్టారు. వరుసగా రెండేళ్లు కేంద్రం 80శాతం, రాష్ట్రం 20శాతం నిధులతో పంచాయతీ పాలన పైలాపచ్చీసులా నడిచింది. ఇక రెండేళ్ల తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు చెడటంతో కేంద్రం నిధులు ఆలస్యంగా రావడం, రాష్ట్రం ఆ నిధులు దారి మళ్లించుకోవడం మూలంగా గ్రామపంచాయతీ పరిపాలన క్రమంగా అస్తవ్యస్తం అయ్యింది. నిధుల కొరత శాపంగా మారింది. పంచాయతీలకు రావాల్సిన 13వ ఆర్థిక సంఘం నిధులు, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన నిధులు (పీఎంజీఎస్‌వై), రూరల్ కమ్యూనిటీ ప్రోగ్రాం (ఆర్‌సీపీ) నిధులు అందకపోవడంతో పెద్ద పంచాయతీ అయితే రూ.30 లక్షలు, చిన్న పంచాయతీ అయితే రూ.10 లక్షల వరకు బకాయిలు రావాల్సి ఉంది. పంచాయతీ నిధులు దారి మళ్లటం, కేంద్రం వాటా రాకపోవడంతో అప్పుల పాలైన కొందరు సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు చూశాం. మూడేళ్ల కాలంగా తాము ఖర్చు చేసిన నిధుల కోసం ఎదురు చూస్తున్న సర్పంచ్‌ల భవితవ్యం అగమ్య గోచరంగా ఉంది. గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం 28 ఫిబ్రవరి 2024 నాటికి ముగిసింది. అంతకుముందు బీఆర్ఎస్ పరిపాలనలో రెండేళ్లు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడాదిన్నరగా సర్పంచ్‌లు అధికారుల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా ఒక్క పైసా బకాయిలు రాలలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత కూడా ఏడాదిన్నర కాలంగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వలన కేంద్రం నుంచి రావాల్సిన నిధులు విడుదల కావడం లేదు. ఎన్నికలు వివిధ కారణాలతో వాయిదా పడుతూ వచ్చాయి. ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధి పద్దు క్రింద రూ.31,426 కోట్లు కేటాయించింది. ఇటీవలే పంచాయతీరాజ్ శాఖా మంత్రి ధనసరి సీతక్క 'పల్లెప్రగతి' పథకం కింద రూ. పదివేల కోట్లు గ్రామ పంచాయతీలకు విడుదల చేశారు. వీటిలో మాజీ సర్పంచ్‌ల బిల్లులు ఏ మేరకు చెల్లిస్తారో లేదో తెలియదు. కానీ, మళ్లీ తెలంగాణ కేబినెట్ ప్రకటనతో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం వచ్చేసింది. అధికారులు బీసీలతో సహా రిజర్వేషన్ల తంతు పూర్తి చేస్తే, ఇక ఎన్నికల నిర్వహణ జరిగి, స్థానిక సంస్థలు బలపడతాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు వివాదాస్పదం అవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో 'పీసా' చట్టం అమలు పరచకుండా అభయారణ్యం పేరుతో, నేషనల్ పార్క్ పేరుతో జీఓ 49 ప్రకారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 349 గ్రామాలను వాటి పరిధిలోకి తెస్తూ ప్రకటన చేయటం పట్ల అక్కడి గిరిజనుల నుంచి నిరసన వ్యక్తం అవుతున్నది. గత ప్రభుత్వ కాలంలోనే ఈ జీఓకు అంకురార్పణ జరిగినప్పటికీ, ఇప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణలో అమలు జరుపుతున్నాయని గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఇక గ్రామ పంచాయతీల్లో పర్యావరణ పరిరక్షణ, గ్రామ పారిశుధ్య కార్యక్రమం నిర్వర్తించడం కోసం 'కార్బన హక్కులు' పేరుతో 'ఎకోలాజికల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్' అనే కేవలం లక్ష రూపాయల ఆర్థిక వనరు కలిగిన స్వచ్ఛంద సంస్థకు పంచాయతీ భూములను లీజు పేరుతో ఇవ్వాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఈ ఆరోపణ నిజమే అయితే ఇది ఎంతమాత్రం అనుసరణీయం కాదు. గ్రామ పంచాయతీలలో స్వచ్ఛంద సంస్థల ప్రవేశం అంటే స్థానిక అధికార వికేంద్రీకరణలో ప్రభుత్వాలు వేలు పెట్టినట్టే. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇట్లాంటి వ్యవహారాలలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. అంతేగాక, గత పరిపాలనా కాలంలో సర్పంచ్‌లకు చెల్లించాల్సిన నిధుల విషయంలో ప్రస్తుత పాలకులు పెద్ద మనసుతో ఆలోచన చేయాలి. అయితే మూడేళ్లుగా అస్తవ్యస్తంగా మారిన గ్రామ పంచాయతీ వ్యవస్థను గానీ, మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను గానీ దారికి తేవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉంది. వచ్చే ఎన్నికలతోనైనా పంచాయతీరాజ్ వ్యవస్థ కుదుటపడాలని కోరుకుందాం.

# ఇకనైనా చైనా మారేనా?



గల్వాన్ లోయలో భారత, చైనాల మధ్య ఘర్షణలు జరిగిన అయిదేళ్లకు మన విదేశాంగ మంత్రి జైశంకర్ చైనాలో అడుగుపెట్టారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) విదేశాంగ మంత్రుల సదస్సుకు హాజరైన సందర్భంగా ఆయన మంగళవారం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ను ఇతర దేశాల విదేశాంగమంత్రులతోపాటు కలవటమేకాక, చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌తో ముందు రోజు భేటీ అయ్యారు. చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీతో కూడా విడిగా భేటీ అయ్యారు. ఇరుగుపొరుగన్నాక సమస్యలు రావటం సహజం. అందునా చైనా వంటి దేశం పొరుగున వుంటే ఇవి మరింత క్లిష్టం కావటం, అవి ఘర్షణలుగా రూపాంతరం చెందటంలో ఆశ్చర్యం లేదు. సరిహద్దుల్లో ఎవరి భూభాగం ఎంతవరకూ వుందన్న అంశంలో మాత్రమే కాదు... పాకిస్తాన్‌తో మనకు సమస్య తలెత్తినప్పుడల్లా ఆ దేశాన్ని నెత్తిన పెట్టుకోవటం చైనాకు అలవాటైంది. ఉగ్రవాద దాడులకు కారణమైన సంస్థల్ని, ఉగ్రవాదుల్ని నిషేధ జాబితాలో చేర్చాలని భద్రతా మండలిలో కోరినప్పుడల్లా చైనా మోకాలడ్డుతోంది. ఇలాంటి సమస్యలెన్ని వున్నా సామర స్య వాతావరణంలో చర్చించుకుని పరిష్కరించుకోవటమే విజ్ఞత. అందుకే అయిదేళ్ల జాప్యం తర్వాతైనా ఈ పరిణామం చోటుచేసుకోవటం హర్షించదగ్గది. నిరుడు అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కలుసుకున్నారు. ఉభయ దేశాల సంబంధాలనూ మళ్లీ పూర్వ స్థితికి తీసుకెళ్లాలని ఆ సమావేశంలో నిర్ణయించు కున్నారు. అటు తర్వాత మధ్య మధ్యలో చైనా వ్యవహార శైలివల్ల ఇబ్బందులేర్పడినా ఇరు దేశాల మధ్య సంబంధాలూ ఎంతో కొంత మెరుగయ్యాయని చెప్పాలి. సరిహద్దుల్లోని డెమ్‌చోక్,డెస్పాంగ్ ప్రాంతాల్లో సైన్యాలను వెనక్కి పిలవాలని ఇరు దేశాలూ నిరుడు అక్టోబర్‌లో నిర్ణయించ టంతో పరిస్థితుల్లో గణనీయంగా మార్పు వచ్చింది. కానీ మొన్న ఏప్రిల్‌లో హఠాత్తుగా విద్యుత్ వాహనాల తయారీలో, ఏఐ సహా అధునాతన సాంకేతికతల్లో తోడ్పడే అత్యంత కీలక ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించింది. అంతర్జాతీయ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) ఒడంబడిక ప్రకారం ఇది సరైంది కాదని మన దేశం చెబుతూ వచ్చింది. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడటానికి కూడా ఇలాంటి ఆంక్షలు ప్రతిబంధ కమవుతాయి. ఈ సంబంధాలు మెరుగుపడటం, అభివృద్ధి చెందటం అంత సులభంగా సాధ్య పడలేదని, జాగ్రత్తగా వ్యవహరించి దీన్ని సుస్థిరపరుచుకో వాల్సిన అవసరం వున్నదని చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్ అన్నట్టు అక్కడి మీడియా తెలిపింది. ఈ విషయంలో చైనా నిజంగా చిత్తశుద్ధి ప్రదర్శిస్తే, కీలక ఖనిజాల ఎగుమతులపై వున్న నిషేధాన్ని తొలగిస్తే ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడతాయి. ప్రపంచంలో రెండూ అతి పెద్ద మార్కెట్లు. కానీ వృథా వివాదాల కారణంగా వాటిని వినియోగించుకోలేని నిస్సహాయత రెండు దేశాలనూ ఆవరిస్తోంది. ఈ ఏడాది చివరిలో ఎస్‌సీఓ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు చైనాలో జరగబోతోంది. దానికి ప్రధాని నరేంద్ర మోదీ వెళ్తున్నారు. కనుక ఈలోగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత పెంచు కోవటానికి కృషి చేయాల్సి వుంది. కశ్మీర్‌లోని పెహల్గాంలో పాకిస్తాన్ నుంచి వచ్చిన ఉగ్రవాదులు దాడిచేయటం, అనంతరం 'ఆపరేషన్ సిందూర్'తో మన దేశం గట్టిగా జవాబీయటం వంటి పరిణామాల్లో చైనా, పాకిస్తాన్ వైపే నిలబడింది. ఇక దలైలామా వారసుడి నిర్ణయం తమ అంతర్గత వ్యవహారమంటూ చైనా వాదిస్తోంది. గత నెలలో బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లతో కలిసి చైనా త్రైపాక్షిక సమావేశం నిర్వహించటాన్ని కూడా సాధారణ విషయంగా పరిగణిం చటానికి వీల్లేదు. ఈ సమావేశానికి ప్రత్యేక ప్రాధాన్యతేమీ లేదని బంగ్లాదేశ్ చెప్పినా, పాకిస్తాన్ మాత్రం భవిష్యత్తు త్రైపాక్షిక సమావేశాలకు ఇది ఆరంభమని ప్రకటించింది. ఇదిగాక అమెరికాలో ట్రంప్ ఆగమనం తర్వాత ఆ దేశం బంగ్లాదేశ్ వ్యవహారాల్లో ఏ పాత్ర పోషిస్తుందనేది ఇంకా అస్పష్టంగా వుంది. చైనాకు వ్యతిరేకంగా ఇండో%-%పసిఫిక్ ప్రాంతంలో మనతో కలిసి కూటమి కట్టిన అమెరికా, దానిపై కూడా తన వైఖరేమిటని చెప్పటం లేదు. తన మనసులోని మాట చెప్పకుండా ఈ మధ్య జపాన్, ఆస్ట్రేలియాలతో జరిపిన సమావేశంలో తైవాన్ విషయంలో చైనా దూకుడు నిర్ణయం తీసుకుంటే మీ చర్యలెలావుంటాయంటూ ట్రంప్ ఆరా తీశారు. అమెరికా ఏం చేస్తుందో, ఏ విషయంలో ఎలా వ్యవహరిస్తుందో తెలియకుండా హామీ ఇవ్వటానికి రెండు దేశాలూ నిరాకరించాయి. ఆస్ట్రేలియా అయితే నేరుగానే అది తన సమస్య కాదన్నట్టు మాట్లాడింది. కనుక స్వీయ ప్రయోజనాల రీత్యా చైనా విషయంలో మనం కూడా ఆచితూచి అడుగేయక తప్పదు. అయితే మన భద్రత విషయంలో రాజీ పడాల్సిన పనిలేదు. ఎస్‌సీఓలో మంగళవారం మాట్లాడిన జైశంకర్ నిర్మొహమాటంగానే మన వైఖరేమిటో చెప్పారు. ఉగ్రవాదం, వేర్పాటు వాదం, తీవ్రవాదం అనే మూడు దుష్టశక్తులతో పోరాడాల్సి వుంటుందని ఆయన ప్రకటించారు. పెహల్గాం దాడి జమ్మూ కశ్మీర్ పర్యాటకాన్ని దెబ్బతీసేందుకు జరిగిన కుట్రని చెప్పటంతోపాటు ఎస్‌సీఓ తన ప్రకటిత లక్ష్యాలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ఎస్‌సీఓకు నేతృత్వం వహిస్తూ దాని లక్ష్యాలకు భిన్నంగా పాకిస్తాన్‌కు మద్దతీయటం సరికాదని చైనా గుర్తించక తప్పదు. స్నేహ సంబంధాలుంటే వాటిని పెంపొందించుకోవటానికి ఇతరేతర మార్గాలున్నాయి. అంతేతప్ప పాక్ తప్పులన్నిటినీ భుజాన మోసుకెళ్లటం తన ఎదుగుదలకు కూడా చేటు తెస్తుందని చైనా గుర్తించాలి.


# సమతా గ్రంథాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు






**అగ్నిధార న్యూస్,( మంథని):** సమత ఫౌండేషన్, సమతా గ్రంథాలయం ఆధ్వర్యంలో శనివారం నాడు పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని అరెంధ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన బి అక్షిత కు ప్రథమ బహుమతిగా రూ. 500, రెండవ స్థానంలో నిలిచిన ఎం వైష్ణవికి ద్వితీయ బహుమతిగా రూ .300, మూడో స్థానంలో నిలచిన డి అక్షరకు తృతీయ బహుమతిగా రూ.200 పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీలత చేతుల మీదుగా నగదు బహుమతి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రంథాలయం అనేద్న్నానికి నిలయం అని, ప్రతి ఒక్కరు చదివి జ్ఞానం పొందాలని ప్రధానోపాధ్యాయులు బి.శ్రీలత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని, ప్రతి ఒక్కరూ జ్ఞాన సముపార్జనకు కృషి చేయాలని సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు ప్రమీల అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దృష్టికి పలు దళితుల సమస్యలు




**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** పెద్దపల్లి జిల్లాలో ఎస్సీ ఎస్టీ వర్గాల వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దృష్టికి కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. పెద్దపల్లి జిల్లాలో ఇతర కులాల చేత దళితులు అనేక రకాల దాడులు, కుల వివక్ష, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని వీటిపై ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వివరించారు. అధికారుల,దృష్టి తీసుకు వెళ్లిన పట్టించుకోవడంలేదని చైర్మన్ కి, కొంకటి లక్ష్మీనారాయణకి, తెలిపారు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు లింగ మల్ల శంకరయ్య విషయంలో కూడా అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని అన్నారు, చెయ్యని తప్పుకు గతంలో సస్పెండ్ కు గురి అయిన లింగమల్ల శంకరయ్య సమస్యను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకుల విజ్ఞప్తి మేరకు, కమిషన్ చైర్మన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ సస్పెండ్ ఎత్తి వేయించి తిరిగి ఉద్యోగం ఇప్పించారని అన్నారు, చైర్మన్ కమిషన్ సభ్యులు చొరవ తీసుకోకుంటే లింగమల్ల శంకరయ్య ని ఇంకా అనేక ఇబ్బందులకు గురి చేసే వారిని ఆవేదన చెందారు, దళితుల సమస్యల పరిష్కారంలో అంకితభావంతో పనిచేస్తున్న చైర్మన్ బక్కి వెంకటయ్యని అందుబాటులో ఉన్న కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణని శాలువాతో ఘనంగా సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు లింగమల శంకరయ్య ప్రముఖ సంఘ సేవకులు ,డాక్టర్ గూళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు

# లారీ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**అగ్ని ధార న్యూస్,( రామగుండం)** లారీ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. శనివారం రామగుండం లారీ అసోసియేషన్ కార్యాలయంలో యజమానుల సంక్షేమ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూ ర్ లారీ యజమానుల సమస్యలను సమీక్షించారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. లారీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. టెండర్ లారీ వ్యవహారాల్లో స్థానిక లారీ యజమానులకు ప్రాధాన్యం ఇవ్వాలని,ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు తో చర్చించి తమకు మద్దతు కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఆర్ ఎఫ్ సి ఎల్ యజమాన్యంతో మాట్లాడి అవసరమైతే సమస్య పరిష్కారం కోసం పోరాటం చేసి తీరుతామని హామీ ఇచ్చారు. హెచ్ కే ఆర్ సమస్యల పరిష్కారానికి గతంలో ఎమ్మెల్యే చేసిన కృషికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,పాండురంగారావు,లారీ అసోసియేషన్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# 11ఇంక్లైన్ ను తనిఖీ చేసిన ఆర్జీ1 జిఎం



**అగ్నిధార న్యూస్,( రామగుండం) :** సింగరేణి ఆర్జీవన్ జిఎం డి. లలిత్ కుమార్ జిడికె 11 ఇంక్లైన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా గని ఏజెంట్ కార్యాలయం లో గనికి సంబంధించిన మ్యాపులను పరిశీలించారు. గని వివిధ సీమ్ ల ప్యానెల్,గని ప్లాన్ లను పరిశీలించారు. గని ఉత్పత్తి,ఉత్పాధకతను,గని లొ తీసుకోవల్సిన రక్షణ చర్యలను వివరించారు. ఆనంతరం గని లోని 3 సీమ్ ఎల్. హెచ్.డి సెక్షన్ లో పని స్థలాలను పరిశీలించారు. గని ఎల్. హెచ్.డి సెక్షన్ లోని అన్ని పని స్థలాలలో వెంటిలేషన్ ఇన్స్ట్రుమెంట్స్ తో గాలి క్వాలిటీ క్వాంటిటీ చెక్ చేశారు. నడకదూర భారం తగ్గించడానికి ఫోర్ సిమ్ టు డిప్ మ్యాన్ రైడింగ్ చైర్ లిఫ్ట్ త్వరగా స్టార్ట్ చేయాలని కోరారు. రెండు నెలలలోమ్యాన్ రైడింగ్ స్టార్ట్ చేపిస్తామని జిఎం చెప్పారు. మెటీరియల్ ట్రాన్స్పోర్ట్ కోసం ఎండ్ లెస్ హలరు,ఎల్. హెచ్.డి. పెట్టాలని తెలిపారు. మెటీరియల్ మోయడానికి కష్టమైన పని స్థలంలో ఇబ్బందిగా ఉన్నందున పని స్థలాలకు దగ్గరగా ఏర్పాటు చేయాలని జిఎం కోరారు. కష్టమైన పని పరిస్థితిలో కార్మికులు పనిచేస్తున్న వారిని జిఎం అభినందించారు. ఉద్యోగులు ఆహారపు అలవాట్లు ఆరోగ్యం పై జాగ్రత్తలు పాటిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని విజ్ఞప్తి చేశారు. రక్షణ,సేఫ్టీ కి సంబంధించిన ఏర్పాట్లు చూడాలని గని అధికారులకు సూపర్వైజర్లకు సూచనలను చేశారు. గనిలో వెంటిలేషన్ కోసం తీసుకుంటున్న చర్యలను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. మరింతగా ఇంప్రూవ్మెంట్ చేయాలని కంప్లైంట్స్ రాకుండా పనిచేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా రక్షణతో పని చేయాలని,అధికారుల సూపర్ వైజర్ల సలహాలను పాటిస్తూ రక్షణతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ చిలక శ్రీనివాస్,గని మేనేజర్ బి.మల్లేశం,గని వర్క్స్ మెన్ ఇన్స్పెక్టర్ యాస శ్రీనివాస్,గని అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ జి.నరేష్ పాల్గొన్నారు.

## పారుపల్లి పాఠశాలలో అంబరాన్నంటిన బోనాల సంబరాలు




**ముత్తారం అగ్నిధార న్యూస్ :** ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు గా బోనాలు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేగోళపు సదానందం జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారికి బోనాలు ఏ సందర్భంలో ఎందుకు సమర్పిస్తారో విద్యార్థుల కు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దుర్గమ్మ మరియు పోతరాజుల వేషధారణలు వివిధ గ్రామ దేవతల వేషధారణతో చూపరులను అలరించారు విద్యార్థులు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ప్రజలలో కలిగే చీడపీడలను తొలగించి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేగోలపు సదానందం కానుగంటి అంజయ్య ఏఏపీసీ చైర్మన్ శ్రీమతి నీలం శోభ ఉపాధ్యాయులు,పెద్ద ఎత్తున తల్లిదండ్రులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను అవగాహన చేసుకుని భావితరాలకు సంప్రదాయా లను భావితరాలకు వారసత్వంగా అందించాలని విద్యార్థులకు సూచించారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగించారు.

## కొంకటి లక్ష్మీనారాయణకు పరామర్శ




**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** మోకాలికి ఆపరేషన్ అయి చికిత్స పొందుతున్న, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఇతర దళిత సంఘాల నాయకులు హైదరాబాదులో కలిసి పరామర్శించారు, ఇటీవల నిమ్స్ హాస్పటల్లో మోకాలికి ఆపరేషన్ జరగడంతో గత 20 రోజులుగా వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్ ,మామిడిపల్లి బాపయ్య ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు లింగమల్ల శంకరయ్య, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ గూళ్ళ రాజు తదితరులు కొంకటిని కలిసి పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.


## కన్నాల పాఠశాలల ఆకస్మిక సందర్శన

**- డి ఈ ఓ మాధవి**




**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి శనివారం మంథని మండలం కన్నాల ఉన్నత పాఠశాల, కన్నాల ప్రాథమిక పాఠశాల,నాగారం పాఠశాల లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రారంభించిన ఏఐ తరగతులను, ఎల్ఐపి,ఎఫ్ ఎల్ ఎన్ తరగతులు పరిశీలించి విద్యార్థులు, ఉపాధ్యాలకు తగిన సూచనలు చేశారు. క్లాస్ రూమ్ అబ్జర్వేషన్ చేసి ఉపాధ్యాయుల బోధన పరిశీలన, విద్యార్థుల సామర్థ్యాలను గమనించి తగిన సూచనలు చేశారు. ఎఫ్ ఆర్ ఎస్ విషయం, లైబ్రరీ, గేమ్స్, ఉండాలి అన్నారు. అదేవిధంగా విద్యార్థులు ప్రతి రోజూ 100 శాతం హాజరు కావాలని, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా డి ఈ ఓ తో పాటు ఎం ఈ ఓ లక్ష్మీ, హెచ్ఎం హరి ప్రసాద్, డి ఆర్ పి రవీందర్, పి ఎస్ మధు పాల్గొన్నారు.

## బురద గూడెంలో మహంకాళి బోనాల జాతర..



**అగ్ని ధార న్యూస్, జూలై 19, మందమర్రి మండలం** మంచిర్యాల జిల్లా, మందమర్రి బుర్రగూడెంలోని త్రిశక్తి అష్టలక్ష్మి మరియు కామాఖ్య దేవి ఆలయంలో బోనాల జాతర ఉంటుందని భక్తులందరూ..పాల్గొని బోనాలను విజయవంతం చేయాలని,ఆలయ అర్చకులు సతీష్ భవాని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని, ఆదివారం మందమర్రి కామాఖ్య ఆలయంలో.. మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించడం జరుగుతుందని,ఈ బోనాల జాతరకు ప్రతి ఇంటి నుండి బోనాలతో రావాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,అర్చకులు సతీష్ భవన్ తెలిపారు.

## నేడు నియోజకవర్గంలో సుంకిరెడ్డి పర్యటన



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** నేడు కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండల కేంద్రానికి చెందిన గాను గట్టు తండాలో,ఐక్యత ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన, ఉచిత త్రాగు నీటి శుద్ధి కేంద్రం ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టాస్క్ సీఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరు కానున్నారు. కావున ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందుబాటులో ఉన్న స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని ఆయన కార్యాలయం నుండి ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ లో భాగంగా కేంద్ర బృందం పర్యటన





- గుంజపడుగు
- ఉప్పట్ల జిపి ల సందర్శన

**అగ్నిధార న్యూస్ మంథని :** స్వచ్ఛ్ సర్వేక్షన్ గ్రామీణ్-2025 లో బాగంగా శనివారం మంథని మండలంలోని గుంజపడుగు, ఉప్పట్ల గ్రామ పంచాయతీలను కేంద్ర బృందం సభ్యులు సందర్శించారు. గ్రామ పంచాయతీలో జరుగుతున్న సచ్చ భారత్ కార్యక్రమలు అమలు అవుతున్న తీరు శెగ్రిగేషన్ శెడ్డు నిర్వాహణ వర్మి కంపోస్ట్ తయారి, ఇంకుడు గుంతల నిర్వాహణ ఇంటి ఇంటికి తిరిగి ప్రజల మరుగు దొడ్ల వాడకం తీరును పరిశీలించారు.వారి వెంట కే.సతీష్ కుమార్ డివిజనల్ పంచాయతీ అధికారి మంథని, టి.శేషయ్య సూరి మండల పంచాయతీ అధికారి మంథని, పి.సదానందం, అధనపు ప్రోగ్రాం అధికారి( ఈజీఎస్ మంథని) రాఘవులు, రేణుక జిల్లా యస్.బి.యం కోర్డినేటర్స్, సంబందిత గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాకతీయ పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు

**అగ్నిధార న్యూస్ మంథని :** ప్రతి సంవత్సరము ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల సందర్భంగా కాకతీయ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోనమెత్తారు.తెలంగాణ బోనాల సందర్భంగా ముందస్తుగా కాకతీయ పాఠశాలలో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ పాఠశాల ప్రాంగణం నుండి బోనమెత్తి ఊరేగింపుగా రేణుక ఎల్లమ్మ గుడి వరకు ఊరేగింపుగా వెళ్లారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో రేణుక ఎల్లమ్మ గుడి వరకు బోనాలతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో ఈ శోభయాత్ర సాగింది. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచారకులు రాష్ట్ర కార్యదర్శి రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ... మన యొక్క తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అందరికీ తెలియజెప్పడం మన బాధ్యత అని ఇలాంటి కార్యక్రమము మంథని పట్టణంలో నిర్వహించడం మొట్టమొదటిసారి అని ప్రశంసిస్తూ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డికి భగవద్గీతను అందజేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ.. వానలు బాగా కురవాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా



పండాలని కోరుకుంటూ అమ్మవారి దీవెనలు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. మంథని డివిజన్ లోనే ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం మొట్టమొదటిసారి అని అన్నారు. అనంతరము రేణుక ఎల్లమ్మ గుడిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ బోనాల సంబరాలలో పాఠశాల డైరెక్టర్లు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మహిళలకు పెద్దపీట






**816 మహిళా సంఘాలకు**
**5,76,56,211 లక్షల చెక్కు పంపిణీ**
**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేరుస్తుందని, మహిళా సంఘాల ఆర్థికా భివృద్ధికి ప్రభుత్వం బాటలు వేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్ లో నాలుగు మండలాల మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీకార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమనగల్లు, కడ్తాల్, మాడుగుల, తలకొండపల్లి మండలాల పరిధిలోని 2378 మహిళా సంఘాలకు రూ.2,29, 62,948 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఆమనగల్లు మండలంలో 285 సంఘాలకు రూ.29,41,073, తలకొండపల్లి మండలంలో 723 సంఘాలకు రూ.76,06,043, కడ్తాల మండలంలో 554 సంఘాలకు రూ.48,59,621, మాడుగుల మండలంలో 816 సంఘాలకు 5. 76,56,211 లక్షలు సంఘాలకు అందజేశారు ఆమనగల్లు, మాడుగుల తలకొండపల్లి కడ్తాల్, మండలాల కు చెందిన మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు అనుగుణంగా మహిళల సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిచ్చి, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తుందని తెలిపారు. అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా రాణించాలని కోరారు ప్రజల ఆకాంక్షల కనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన చేస్తుందని తెలిపారు.సమావేశంలో డి ఆర్ డి ఓ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత మాడుగుల మహిళా సంఘం అధ్యక్షురాలు నిర్మల,మరియు సుధ,మల్లమ్మ,లావణ్య, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, యాటా గీత నరసింహ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, పిఎసిస్ చైర్మన్ గంప వెంకటేష్, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆమనగల్ మండల అధ్యక్షుడు జగన్ మాడుగుల మండల అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, కడ్తాల్ మండల అధ్యక్షుడు బిచ్చ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు మంగ్లి రాములు సింగల్ విండో డైరెక్టర్ కొప్పు జగన్,మార్కెట్ డైరెక్టర్, అంజయ్య గుప్త,శ్రీశైలం, శ్యామ్ సుందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్, అజీజ్, కసిరెడ్డి యువసేన నాయకులు మెకానిక్ బాబా యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ నాయక్, కొండల్ రెడ్డి,తది తరులు పాల్గొన్నారు.

## కనుకుంట్ల రమేష్ ను సన్మానించిన డీజేఎఫ్ నాయకులు

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం (డి జె ఎఫ్ )డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గం సమావేశం మంచిర్యాలజిల్లా అమ్మ గార్డెన్ లో నిర్వహించారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా ఎన్నికైన కనుకుంట్ల రమేష్ ను రాష్ట్ర అధ్యక్ష కార్యవర్గ సభ్యులు సన్మానించినారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు పార్వతి రాజిరెడ్డి, జాతీయ నాయకులు కోల శ్రీనివాస్, పిల్లి రాజమౌళి, పెద్దపల్లి జిల్లా డి జే ఎఫ్ అధ్యక్షులు కల్లెపెల్లి కుమార్, వాస్తవం నెట్వర్క్ ఇన్చార్జి మామిడి స్వామి, జిల్లా నాయకులు పురమాల తిరుపతి, కన్నూరి జేష్ బడికల కృష్ణ మరియు ఇతరత్రా జిల్లా రాష్ట్ర నాయకులు అధిక సంఖ్యలో డిజెఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.25 వేలు విరాళం

సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు గోపాల్ నాయక్ 10 వేలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల పరిధిలోని హర్యా నాయక్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు కొరకు శనివారం తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ కు రూ,25000 విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా గోపాల్ నాయక్, కోర్ర కృష్ణ మాట్లాడుతూ, నేర రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. తండాలో సీసీ కెమెరాల ఏర్పాటుకు తమ వంతు సహాయంగా రూ,25 వేలు అందజేశామని ఇంకా గ్రామంలో దాతలు ముందుకు వచ్చి విరాళాలను అందజేయాలని గ్రామస్తులను కోరారు అనంతరం తలకొండపల్లి సబ్ ఇన్ స్పెక్టర్ ఎ.శ్రీకాంత్ మాట్లాడుతూ నేరాలను అరికట్టడంలో నేరస్థులను త్వరగా పట్టుకోవటంలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయన్నారు.గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు యువకులు,పెద్దలు ముందుకు వచ్చి విరాళాన్ని అందించిన గోపాల్ నాయక్,రూ,10 వేలు,కొర్ర కృష్ణ రూ,5 వేలు,లఖ్య,రూ,2 వేలు,లాచ్య నాయక్ రూ,2 వేలు,వెంకటేష్ రూ,2 వేలు, భాస్కర్ రూ,2 వేలు,సురేష్ రూ,2 వేలు,అందజేశారు.వీరిని ఎస్సై శ్రీకాంత్ అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు,తదితరులు ఉన్నారు.

## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లోని కోరింట కుంట తండా కి రూప్ సింగ్ తండ్రి చంద్యా నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక బి పార్టీ నాయకుల ద్వారా బి ఆర్ఎస్ పార్టీ రాష్ట నాయకులు ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణం లో భాగంగా ఇంటి ఫినిషింగ్ కోసం సిమెంట్ ఇప్పించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి రూప్ సింగ్ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ రవి, రవీందర్, నరేష్, మల్లేష్,తది తరులు పాల్గొన్నారు.

## మార్గదర్శి పాఠశాలలో బోనాల వేడుకలు

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** గోదావరిఖని 5ఇంక్లైన్ లో కల మార్గదర్శి హై స్కూల్ లో ఆషాడ మాసం బోనాల పండుగను పాఠశాల ఆవరణము నుండి దుర్గామాత దేవాలయం వెళ్లి దుర్గామాత ఆలయంలో ఉపాధ్యాయులు విద్యార్థులు మొక్కలు చెల్లించారు పాఠశాల హెచ్ఎం లక్కాకుల రవి మాట్లాడుతూ... బోనాల ప్రత్యేకతను బోనాల విశిష్టతను పిల్లలకు వివరించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు పోషకులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు పాఠశాలలోని విద్యార్థులు బోనాల పోతరాజు దుర్గామాత వేషధారణతో ఎంతో ఆకర్షణగా నిలిచారు కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జమున రాణి, మానస, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మార్కపురి సూర్య ఎన్నిక

హర్షం వ్యక్తం చేసిన ఏఐవైఎఫ్ శ్రేణులు

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెద్దపల్లి జిల్లా నాలుగో మహాసభలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్ గార్డెన్స్ లో ఘనంగా జరిగాయని ఈ మహాసభలలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా యువజన నాయకుడు మార్కపురి సూర్యను ఎన్నుకోవడం జరిగిందని యువజన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సూర్య ఎన్నిక పట్ల ఏఐవైఎఫ్ రామగుండం నగర సమితి అధ్యక్ష కార్యదర్శులు సాదుల శివ ఆసాల నవీన్ లతోపాటు రాణవేణి సుధీర్ కుమార్ పోతరాజు నాగరాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. 2009లో వామపక్ష భావజాలానికి ఆకర్షితుడై కమ్యూనిస్టు నాయకుడు సిపిఐ తిరుపతి కుమారుడిగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో చేరి అనేక విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొంటూ 2010లో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శిగా 2011లో జిల్లా సహాయ కార్యదర్శిగా 2013లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికల కావడంతో పాటు నాటి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేయడం జరిగింది అంతేకాకుండా కార్పొరేషన్ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల పైన అనేక సందర్భాల్లో ఉద్యమాన్ని నిర్మించడంతోపాటు పారిశ్రామిక ప్రాంతంలో మోడల్ పాలిసెట్ పరీక్ష నిర్వహించి వేలాదిమంది విద్యార్థులను పాలిటెక్నిక్ విద్యావైపు ఒక అవగాహనను కల్పించే కార్యక్రమాన్ని కొన్ని సంవత్సరాలపాటు చేయడం జరిగింది అనంతరం యువజన సంఘం అయినా ఏఐవైఎఫ్ లో చేరి నగర కార్యదర్శిగా 2022లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పనిచేసి ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం కొనసాగుతూనే యువజన నాయకుడిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమని వారు అన్నారు.

## లారీ కుటుంబ సభ్యులకు అండగా నేను ఉన్నాను ఎమ్మెల్లే రాజ్ ఠాకూర్

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** శనివారం రోజున రామగుండం లారీ అసోసియేషన్ కార్యాలయంలో యజమానుల సంక్షేమ సంఘ సభ్యులతో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ భేటీ అయ్యారు.లారీ యజమానుల సమస్యలుఅడిగితెలుసుకున్నారు.సమస్యలనుసమీక్షించి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. లారీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు తమకూ అందాలని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అదనంగా, టెండర్ లారీ వ్యవహారాల్లో స్థానిక లారీ యజమానులకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు తో చర్చించి తమకు మద్దతు కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు.వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఆర్ ఎఫ్ సి ఎల్ యజమాన్యంతో మాట్లాడి అవసరమైతే మీ అందరి సమస్య పరిష్కారం కోసం పోరాటం చేసి తీరుతా సమస్యను పరిష్కారం చేస్తా అన్నారుఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ సంబంధిత లారీ అసోసియేషన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# వాస్తవాలను ప్రజలకు తెలపాలి




**ప్రమాణం చేసిన పాత్రికేయ మిత్రులు.**
**డీజే ఎఫ్ రాష్ట్ర నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం**

**అగ్నిధారన్యూస్, జూలై 19, మందమర్రి మండలం** రాష్ట్ర నలుమూలల నుండి వందలాదిగా కదలి వచ్చిన కలం యోధులు శనివారం మంచిర్యాల జిల్లా ప్రాంగణంలోని అమ్మ గార్డెన్ పార్కులో నిర్వహించిన డి జె ఎఫ్ రాష్ట్ర కార్యవర్గంలో నూతనంగా పదవులను అలంకరించిన సభ్యులను తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి, విచ్చేసినటువంటి విలేకరుల ఆధ్వర్యంలో.ఘనంగా సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో. డి జె ఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి సమక్షంలో. నూతనంగా జాతీయ సంఘంలో పదవులు అలంకరించిన,జాతీయ కార్యదర్శి కోలా శ్రీనివాస్,జాతీయ సంయుక్త కార్యదర్శులు మారేపల్లి వేణుగోపాల్ రెడ్డి,పిల్లి రాజమౌళి అదేవిధంగా.. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పార్వతి రాజిరెడ్డి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్,కార్య నిర్వాహక అధ్యక్షులుగా.. సోరుపాక రాజు, రమేష్ గౌడ్ మహంకాళి స్వామి లను పలువురు విలేకరులు సన్మానించుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విచ్చేసి, మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్నటువంటి విలేకరులు నిజాయితీతో నిబద్ధతతో నిజాన్ని రాయాలని, అక్రిడేషన్ తో సంబంధం లేకుండా..నిజాన్ని బయటికి తీసే వాళ్ళు అంటే..ఏ ప్రభుత్వ అధికారైన గౌరవిస్తారని,ప్రజా ఉపయోగం కోసం,ప్రజాహితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న విలేకరులకు తప్పకుండా సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని హితవు పలికారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మోకనపల్లి బద్రి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో. మంచిర్యాల జిల్లా సభ్యులు కాకుండా..వివిధ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టు మిత్రులు వందలాదిగా తరలివచ్చి. కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పంచాయతీ కార్యదర్శుల పనితీరు మారాలి






## రికార్డులను పరిశీలించిన నేషనల్ లెవెల్ మానిటరింగ్ సభ్యులు ఎంపీడీవో వెంకట్ రాములు

**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి)**కల్వకుర్తి మండలంలోని బెక్కర, ముకురాల మరియు వేపూరు గ్రామ పంచాయతీలను నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం తనిఖీ చేయడం జరిగింది అని ఎంపీడీవో వెంకట్ రాములు తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ లెవెల్ మానిటరింగ్ సభ్యులు గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలిస్తూ గ్రామపంచా యతీ అభివృద్ధి పై పంచాయతీ కార్యదర్శులు దృష్టిపెట్టాలని వారు అన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు స్వయం సహాయక సంఘాల పనితీరు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగము చేపట్టిన సిసి రోడ్ల పనులు మొదలైన అంశాలను జిల్లా మానిటరింగ్ సభ్యులు పరిశీలించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో టీం సభ్యులు శ్రీబాల మురళి మరియు రాధిక రావడం జరిగింది ఇందు వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ వెంకట్ రాములు పంచాయతీ కార్యదర్శులు నరేందర్, దీప, లింగమయ్య, తిరుపతయ్య, మరియు మండల స్థాయి అధికారులు ఏపిఎం సైదులు ఏపీవో రాజు పాల్గొనడం జరిగింది.

# నిరంజన్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదు

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** బీసీ ఎమ్మెల్యేను అవమానించిన రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని, కులాలను ఉద్దేశించి మాట్లాడడం సరైన పద్ధతి కాదని నిరంజన్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదని వనపర్తి జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్ శనివారం రాజనగరం సమావేశంలో అన్నారు.నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు శనివారం 12వార్డ్ (రాజానగరం) లో ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో మాజీ ఎం.పి.టి.సి.విజయలక్ష్మి స్వగృహంలో జరిగింది. ఇట్టి సమావేశంలో గట్టు యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ కలసి మాట్లాడారు. రేవంత్ రెడ్డి పర్యటన కేవలం కె.సి.ఆర్ ని,జిల్లా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ని విమర్శించడం తప్ప జిల్లాకు ఒక్క అభివృద్ధి పథకం మంజూరు చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.కె.సి.ఆర్ హయాములో కల్వకుర్తి,నెట్టెంపాడు,భీమా,కోయిల్ సాగర్ పెండింగ్ పనులు పూర్తి చేసి లక్షలాది ఎకరాలకు నిరందించిన ఘనత కె.సి.ఆర్ది మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిది అని 90శాతం పూర్తి అయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును 10శాతం పూర్తి చేయలేని సి. ఎంకి మా నాయకులను విమర్శించే నైతిక హక్కు ఎక్కడిది అని ప్రశ్నించారు.కేవలం 25వేల కోట్లు కేటాయించలేని ముఖ్యమంత్రి,జిల్లా నేతలు ఉత్సవిగ్రహాలుగా మిగిలిపోయారని అన్నారు.నిండు సభలో బి.సి మంత్రి వాకిటి.శ్రీహరిని చేపలు పట్టుకునే వ్యక్తిని మంత్రిని చేసాను అని బట్టలు ఉతికే శంకర్ ను ఏం.ఎల్.ఏ చేశానని మాట్లాడం సి.ఏంఅహంకారానికి,అహంభావానికి నిదర్శనం అని వెంటనే బి.సి బిడ్డలకు క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధకులు 10ఏండ్లు సుపరిపాలన అందించిన మా నాయకుడు కే.సి.ఆర్ని తూలనాడడాన్ని ప్రజలు అసహించుకుంటున్నారని ఇకనైనా సి.ఏం.భాషతీరు మార్చుకోవాలని హితవు పలికారు. నిరంజన్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు అందించారని చెరువుల పునరుద్ధరణ చేశారని,రోడ్ల విస్తరణ ఐ.టి హబ్,అనేక విద్యాలయాలు స్థాపించి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు. వాకిటి.శ్రీధర్,రమేష్ గౌడ్ మాట్లాడుతూ సి.ఎం అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారు అని రైతు భరోసా,రుణ మాఫీ 40శాతం కూడా ఇవ్వకుండా పూర్తి చేశామని అనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళకు 2500,ఆసరా పింఛన్లు 4000 నిరుద్యోగులకు భృతి,విద్యార్థినులకు స్కూటీలు,తులం బంగారం వంటి హామీలు అమలు చేసిన తర్వాత ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ విజయ దుందుభి మోగిస్తోంది అని అన్నారు ఈ సమావేశములో గ్రామ పార్టీ అధ్యక్షులు స్టార్. ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్స్ బండారు.కృష్ణ,నాగన్న యాదవ్,గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్ స్టార్.రహీమ్, మురళిసాగర్ డాక్టర్. డ్యానియల్ సతీష్ బాలరాజు నందిమల్ల. సుబ్బు మునికుమార్ ఏ.కె. పాషా రామకృష్ణ, అనపటి.రాము,గ్రామ నాయకులు బుచ్చిబాబు కుమ్మరి సత్యన్న చంద్రయ్య,వెంకటేష్,రంజిత్,రఘు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాణి హై స్కూల్ లో బోనాలు, గోరింటాకు వేడుకలు

**అగ్నిధారన్యూస్ 8ఇంక్లైన్** కాలనీ 8ఇంక్లైన్ కాలనీలోని శ్రీవాణి పాఠశాలలో శనివారం రోజున బోనాలు ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు అమ్మవారు, పోతరాజు వేషంతో వచ్చి అందరిని అలరించారు. విద్యార్థులు సంప్రదాయం బద్ధమైన దుస్తులతో ఆకర్షణగా నిలిచారు. పాఠశాల నుండి ప్రారంభమైన బోనాల ఉత్సవాలు 8వ కాలనీ పురవీధుల గుండా విద్యార్థిని విద్యార్థుల నృత్యాలతో డబ్బు సప్పులతో తిరుగుతూ అమ్మవారి గుడికి వెళ్లి మొక్కులు చెల్లించారు. అనంతరం విద్యార్థులకు ఆషాడ మాసంలో గోరింట ఆకు పెట్టించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జి లక్ష్మీ కుమార్ భాగ్యలక్ష్మి, హెచ్ ఎం మానస, సిహెచ్ శివకృష్ణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సదుపాయాలతో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి



**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్** ప్రాణాపాయ స్థితిలో గర్భిణీ మహిళకు రక్తహీనత తో పాటు ఉమ్మ నీరు ఎక్కువగా పోవడంతో పలు ఇబ్బందికర పరిస్థితులలో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ రమాదేవి ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వాసుపత్రిలో ప్రాణాన్ని కాపాడి నిండు గర్భిణికి చికిత్సను అందించారు. వివరాల్లోకి వెళితే.. కల్వల యశోద గర్భిణి శుక్రవారం రోజున బీపీ ఎక్కువై, అధిక రక్తహీనతతో పాటు ఎక్లామ్సియా, ఫిట్స్ వచ్చే అవకాశాలు ఉండడంతో చికిత్సను అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చి నార్మల్ డెలివరీ చేయగా ఇద్దరు మగ శిశువులు జన్మించారు. ఏడవ నెలలో పురిటి నొప్పులు రావడంతో ఆమెకు తగిన ధైర్యం చెప్పి నెలలు నిండిన తర్వాత పూర్తి చికిత్సను డాక్టర్ అందజేసింది. ఈ సందర్భంగా డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు మెరుగైన వైద్య చికిత్సను అందిస్తున్నామని ఆమె తెలిపారు. తనను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడి ప్రత్యేక చొరవ తీసుకొని పెద్దఆస్పత్రి పంపే అవకాశం ఉన్న ఇక్కడ వైద్యం అందించినందుకు ఆసుపత్రి బృందానికి యశోద కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బిసి రిజర్వేషన్ సామాజిక న్యాయాన్ని తారుమారు చేస్తుందా?

**జనాభా పెరిగిందని రిజర్వేషన్ కోరడం సమాజానికి ప్రమాదకరమా?**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** ( గంగవరం రామకృష్ణారెడ్డి ): ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాల అభివృద్ధి ఒక సమతుల్య సామాజిక నిర్మాణానికి ఆధారంగా ఉంటుంది. అయితే ఇటీవలి కాలంలో కొంతమంది బీసీ వర్గాల నాయకులు, తమ వర్గపు జనాభా పెరుగుదల ఆధారంగా రిజర్వేషన్లు పెంచాలని కోరుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్న దృశ్యం మనకు కనిపిస్తోంది. దీన్ని రాజకీయంగా మార్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం దానికి నాయకత్వం వహిస్తున్న రెడ్డి సామాజిక వర్గం వత్తాసు పలికి ఏకంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించకుండా ప్రతిపాదనలు పంపడం అన్ని రాజకీయ పార్టీలకను ఆలోచనలో పడేసింది. ఇది సామాజిక న్యాయం యొక్క అసలు తత్వాన్ని తారుమారు చేసే దిశగా ఉంది. ఈ అంశంలో లోతుగా నేను విశ్లేషించిన తర్వాత ఈ విధమైన వాదనల వెనుక ఉన్న అసత్యత, బాధ్యతారాహిత్యాన్ని విమర్శించడమేలక్ష్యమని భావిస్తున్నాను. బాల్యవివాహాలు చట్ట విరుద్ధం అయినా విరమించని వ్యవహారం బీసీ వర్గాల్లో చాలా ప్రాంతాల్లో ఇంకా 15 సంవత్సరాల లోపలే బాల్యవివాహాలు జరగడం ఒక గోప్యమైన కానీ తీవ్రమైన సమస్య. భారతదేశంలో బాల్యవివాహాలు నిషిద్ధం అయినప్పటికీ, ఈ చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం గానీ, సంబంధిత వర్గాల నాయకత్వం గానీ శ్రద్ధ చూపడం లేదు. దీనివల్ల చిన్న వయసులోనే తల్లిదండ్రులయ్యే వారు, అవగాహన, విద్య లేకుండా ఉన్నత కుటుంబ ప్రణాళికలో విఫలమవుతున్నారు అని విమర్శలు ఉన్నాయి మరి దీనిపైన బాధ్యతారహితంగా ఉన్న ప్రభుత్వాలు నాయకులు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి.

**జనాభా నియంత్రణపై నిర్లక్ష్యం అభివృద్ధికి అడ్డు**

ప్రతి అభివృద్ధిశీల దేశంలో జనాభా నియంత్రణ కీలకమైన అంశం. కానీ బీసీ వర్గాల్లో ఈ అంశంపై ప్రభుత్వ ఆలోచన, కార్యాచరణ అస్పష్టంగా ఉంది. పేదరికం, సంకుచిత ఆచార వ్యవస్థల వలన పెద్ద కుటుంబాల కల్పన ఒక సాధారణ అంశమైపోయింది. దీనికి వ్యతిరేకంగా చైతన్యం కల్పించాల్సిన ప్రభుత్వ వ్యవస్థ, రాజకీయ లబ్దిదారుల ఒత్తిడికి లోనై మౌనంగా మారిపోయింది అని చెప్పడంలో నాకు ఎలాంటి సందేహం లేదు.జనాభా పెరిగిందని రిజర్వేషన్ కోరడం సమాజానికి ప్రమాదకరం.రిజర్వేషన్ అనేది సామాజిక, ఆర్థిక, విద్యా వెనుకబాటుదల ఆధారంగా ఇవ్వాల్సిన హక్కు. జనాభా ఆధారంగా ఇచ్చే రిజర్వేషన్, నిజమైన వెనుకబడిన వర్గాలకు అన్యాయంగా మారే ప్రమాదం ఉంది. అంతేగాక, ఇది బాధ్యతారాహిత్యాన్ని ప్రోత్సహించే ప్రక్రియ. "మేము ఎక్కువమంది కావడం వల్ల మాకు ఎక్కువ హక్కులు కావాలి" అనే వాదన ఓవర్‌సింప్లిఫైడ్, అవివేకపూరితమైన దృక్పథం. ఏది ఏమైనప్పటికీ విమర్శలు కాకుండా మార్గదర్శకంగా ఉండాలని నా ఆశ అభిలాష.



# ముందురోజే 'హరి హర వీరమల్లు' పెంచిన టికెట్ ధరలు!

అమరావతి: పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతికృష్ణ దర్శకులు. నిధి అగర్వాల్ కథానాయిక. ఏఎం రత్నం నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతి ఇస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సినిమా విడుదలైన మొదటి రెండు వారాలు రేట్లు పెంచేందుకు అనుమతి ఇవ్వాలని చిత్ర నిర్మాత ప్రభుత్వాన్ని కోరగా, కేవలం మొదటి 10 రోజులకే రేట్లు పెంచడానికి ప్రభుత్వం అవకాశమిచ్చింది. అంటే జులై 24 నుంచి ఆగస్టు 2 వరకూ పెంచిన టికెట్ ధరలు అమల్లో ఉంటాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో లోయర్ క్లాస్‌పై రూ.100 (జీఎస్టీతో కలిపి) అప్పర్ క్లాస్‌పై రూ.150 (జీఎస్టీతో కలిపి) పెంచుకునే వెసులుబాటు కల్పించగా, మల్టీప్లెక్స్‌లో రూ.200 (జీఎస్టీతో కలిపి) వరకు పెంచేందుకు అనుమతి ఇచ్చింది. అలాగే విడుదలకు ముందు రోజైన జులై 23న (బుధవారం) రాత్రి 9గంటల పెయిడ్ ప్రీమియర్‌కు కూడా పచ్చజెండా ఊపింది. ఈ టికెట్ ధర రూ.600 (జీఎస్టీ అదనం) నిర్ణయించారు. ఎంపిక చేసిన కేంద్రాల్లో మాత్రమే ఈ షోకు అనుమతి ఉంది. సినిమా విడుదల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో పాటు, పోలీస్‌శాఖకు కూడా మార్గనిర్దేశం చేసింది. మరోవైపు తెలంగాణలో టికెట్ ధరలను పెంచాలని కోరుతూ నిర్మాత ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు. దీనిపైనా త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. చారిత్రక ప్రాధాన్యం ఉన్న సినిమా కావడంతో అనుమతి లభించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. బెనిఫిట్ షోల విషయంలోనూ స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. తెల్లవారుజామున 4గంటల షోతో పాటు, విడుదలకు (%ఘ్రుతీఱ ఘ్రుతీఝ జవవతీఝ ఝశ్రీశ్రీబ తీవశ్రీఝంవ ఝ్ఖవ%) ఒకరోజు ముందు ఇక్కడ కూడా షో వేసే అవకాశం ఉంది.


# 'సన్ ఆఫ్ సర్దార్2' విడుదల వాయిదా.. కొత్త తేదీ ఇదే



ఇంటర్నెట్‌డెస్క్: తెలుగులో విజయవంతమైన 'మర్యాద రామన్న'కు రీమేక్‌గా వచ్చిన 'సన్ ఆఫ్ సర్దార్' బాలీవుడ్‌లో ఘన విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. దానికి కొనసాగింపుగా వస్తున్న తాజా చిత్రమే 'సన్ ఆఫ్ సర్దార్ 2' అజయ్ దేవగణ్ మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సీక్వెల్ జులై 25న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అనివార్య కారణాల వల్ల ఈ మూవీ విడుదల వాయిదా వేస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఒక వారం ఆలస్యంగా ఆగస్టు 1న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. విజయ్ కుమార్ అరోరా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌తో పాటు, పాటలు కూడా ప్రేక్షకులను విశేషంగా అలరిస్తున్నాయి.

# హిందీలో 'సామ్రాజ్య' పేరుతో రాబోతున్న విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'

స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్‌డమ్'. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జూలై 31న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమాను హిందీలో విడుదల చేయట్లేదని కొన్ని రోజులుగా రూమర్స్ వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ రూమర్స్‌కి చెక్ పెడుతూ హిందీలో విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను హిందీలో కూడా జూలై 31న విడుదల చేయబోతుండగా.. టైటిల్ మాత్రం ఛేంజ్ చేశారు. కింగ్‌డమ్‌కి బదులుగా ఈ చిత్రం సామ్రాజ్య పేరుతో హిందీలో విడుదల కాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రయూనిట్ కొత్త పోస్టర్‌ను పంచుకుంది. కింగ్‌డమ్ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నాడు.






# నా కలలు తనవిగా భావిస్తాడు.. విజయ్ దేవరకొండపై తమ్ముడు పోస్ట్

ఇంటర్నెట్ డెస్క్: విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న సినిమా 'కింగ్డమ్' ఇటీవల ఈ చిత్రం నుంచి 'అన్నా అంటేనే..' పాట విడుదలైన విషయం తెలిసిందే. అన్నదమ్ముల అనుబంధాన్ని చూపేలా ఉన్న ఆ పాట విని తాను భావోద్వేగానికి గురైనట్లు విజయ్‌దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ పోస్ట్ పెట్టారు. వారిద్దరి చిన్నప్పటి ఫొటోలతో చేసిన వీడియోను పంచుకున్నారు. "ఈ పాట విని ఎమోషనల్ అయ్యాను. నాకెప్పుడు కష్టం వచ్చినా విజయ్ నాకోసం ముందుంటాడు. నా కలలను తనవిగా భావిస్తాడు. మన తోబుట్టువులు బయటకు కనిపించకుండానే మనపై ఎంత ప్రేమ చూపిస్తారో నాకు మా అన్నను చూసే అర్థమైంది. మన నుంచి ఏమీ ఆశించకుండానే ఎంతో ప్రేమ చూపిస్తారు. బహుశా ఈ పాట మా ఇద్దరి కోసమే రాసి ఉంటారు. అన్న అంటే నీలా ఉండాలి" అంటూ విజయ్ దేవరకొండను ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. తాజాగా 'కింగ్డమ్' నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ విజయ్ దేవరకొండపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "విజయ్ 'అర్జున్ రెడ్డి'లో ఒకలా కనిపించారు. 'గీత గోవిందం'లో మరోలా కనిపించారు. ఈ రెండు సినిమాల తర్వాత అతడు తన నటనకు తగిన సినిమాలు చేయలేదని అలాంటి కథలు రాలేదని ప్రేక్షకుల్లో కంప్లైంట్ ఉంది. 'కింగ్డమ్'తో అది పోతుంది. విజయ్‌కు ఈ సినిమా సరిగ్గా సరిపోతుంది" అని అన్నారు. దీంతో 'కింగ్డమ్'పై అంచనాలు నెలకొన్నాయి.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com